# 4. జుమా ఖుత్బా

Disclaimer:

Arshad Basheer madani ke urdu books ko  Roman English mai lane wale ahbab Mubarakbadi ke mustahiq hai ke unoun ne asan kia urdu reading Na janne Waloun ke liye

الحمد لله

فجزاكم الله خيرا

Note : arshad basheer madani ne Word to Word check  nahi kia Kiunke bohut books ko roman Kia gaya un sab ko Check karna asan nahi, time ka commitment deegar Urdu books Aur syllabus par laga huva hai is liye badi mazirat ke sat arz hai ke jahan kahin apko pronunciation  ya talaffuz mai Diqqat lage Urdu Janne Waloun se asal Kitab ki taraf rujoo farmaen in sha Allaah in sha Allaaah

Askislampedia ki Team ka shukriya ke Roman mai book lane mai madad faramee

Khas tour se

Riaz bhai , shaikh  abdullah Umeri, faheem iqbal , Mushtaq ahmed Aur baz sisters bhi hain jo madad kie Aur kuch brothers bhi madad kie Likin ijazat nahi hai ke unka naam zikr Kia jae Allaah qabool farmae sab ki mahant

*********

Ameen

Shukriya

Shoba e nashro ishaat,

Askislampedia

# ఇస్లాంలో శాంతి సందేశం మరియు ఇతర ధర్మాలలో శాంతి ప్రస్తావన

వక్త – షేఖ్ అర్షద్ బషీర్ మదనీ

ముందు మాట: ఇస్లాం ధర్మం మరియు స్వామీ శంకరాచార్య

ఇతర ధర్మాలలో శాంతి ప్రస్తావన

శాంతి స్థాపన కోసం ఇస్లాం చేసిన ప్రయాసం

శాంతిలో రెండు రకాలు:

1. వ్యక్తిగత శాంతి మార్గాలు:

   1. తౌహీద్ (ఏకదైవారాధన) స్వీకారం

ఇతర ధార్మిక పుస్తకాల్లో  దేవుడు ఒక్కడే అన్న సాక్ష్యాలు మరియు అల్లాహ్ పేరు ప్రస్తావన

అల్లాహ్ లక్షణాలు మరియు వాటి పరిచయం

   2. ముహమ్మద్ ﷺ ప్రవక్త నిర్ధారణ

ముహమ్మద్ ﷺ పూర్తి మానవజాతి కొరకు పంపబడ్డ ప్రవక్త

ముహమ్మద్ ﷺ గురించి ఇతర ధార్మిక గ్రంథాల్లో

ముహమ్మద్ ﷺ ప్రవక్త అని శాస్త్రవేత్తలు కూడా నిర్ధారించారు

3. ప్రళయదినం పై విశ్వాసం ద్వారా మానవునికి మనశ్శాంతి లభిస్తుంది

2. సామాజిక శాంతి

శాంతి స్థాపన కోసం ఇస్లామీ బోధనలు

ప్రాపంచిక వ్యామోహం మరియు పాపాల నుండి దూరంగా ఉండాలి

ఉత్తమ వ్యవహారం మరియు ప్రజాసేవ

మానవజాతిపై అత్యాచారం నిషేధం

అరాచకం కూడా నిషేధం

అరాచక సమయంలో జ్ఞానం గల వారు మరియు అల్లాహ్ పై విశ్వాసం (ఏకదైవారాధన పై విశ్వాసం) ఉన్న వారి వైపు మరలాలి

చాలా కఠిన పరిస్థితుల్లో కూడా అవిశ్వాసులతో (ముస్లిమేతరులతో) ఉత్తమంగా వ్యవహరించాలి అని ఆదేశించబడింది

యుద్ధం కంటే ముందు యుద్ధ నివారణకు ప్రయత్నించాలి

యుద్ధ సమయంలో కూడా ముస్లిమేతరుడు, శాంతి మరియు సంధి ప్రస్తావనతో వస్తే, అతన్ని రక్షించడం విధి చేయబడింది

ప్రపంచంలో నేడు అశాంతికి కారాణాలు:

1. పరదా వ్యవస్థ అంతం
2. వడ్డీ వ్యవస్థ వృద్ధి చెందడం
3. మద్యం మరియు ఇతర మత్తు పదార్థాల సేవన
4. అన్యాయం, మానవ అధికారాల ఉల్లంఘన మరియు తీవ్రవాదం

మానవ అధికారాల విలువను గుర్తిస్తే, శాంతి స్థాపన సులభం అవుతుంది

ఆత్మహత్య నివారణ

ముస్లిమేతర తల్లిదండ్రుల సేవ ఆదేశం

ఇతర మతాలను, ధర్మాలను గౌరవించే ఆదేశం

ముస్లిం మరియు ముస్లిమేతర ఇరుగు పొరుగు వారితో ఉత్తమంగా వ్యవహరించే ఆదేశం

సంబంధాలను పెంచాలి, వాటిని తెంచకూడదని ఆదేశించబడింది

అమాయక ముస్లిమేతరునితో ఉత్తమంగా వ్యవహరించాలని ఇస్లాం ధర్మం ఆదేశిస్తుంది

## మధ్యవర్తిని చంపడం నిషిద్ధం

## అంతిమ పలుకులు మరియు అందరికీ ఇస్లాం పరిచయం, దాని వైపు పిలుపు

## ముందు మాట: ఇస్లాం ధర్మం మరియు స్వామీ శంకరాచార్య

కొంతసేపు ముందు మీరు స్వామీ శంకరాచార్య గారి ద్వారా చాలా మాటలు విన్నారు. స్వామీజీ గారు ఖుర్ఆన్ మరియు హదీసు పుస్తకాల అధ్యయనం చేసారు అని తెలిసి మాకు చాలా సంతోషం కలిగింది. ఆయన మాటలు విని నాకు అబ్దుల్లాహ్ బిన్ సలామ్ రజిఅల్లాహుఅన్హు గారు గుర్తుకు వచ్చారు. అబ్దుల్లాహ్ బిన్ సలామ్ రజిఅల్లాహుఅన్హు గారు ఒక యూదుడు. ఆయనకు ముహమ్మద్ ﷺ గారిని కలవక ముందు, ఇస్లాం గురించి మరియు ముహమ్మద్ ﷺ గురించి, అనేక అపోహలు ఉండేవి. ఆయన యూద జాతి నాయకుడు, అయిననూ ఆయన ముహమ్మద్ ﷺ గారిని మొదటిసారి చూడగానే, ఈ ముఖం ఒక అబద్ధాలకోరుది మాత్రం కాదు, అని కలిమా పఠించి 'లా ఇలాహ్ ఇల్లాల్లాహ్ ముహమ్మదుర్ రసూలుల్లాహ్' వెంటనే ఇస్లాం

స్వీకరించారు. ఇలాగే స్వామీజీ గారు కూడా ఇస్లాం అధ్యయనం చేస్తున్నారు. ఇంతకు ముందు ఆయన ఒక పుస్తకాన్ని రచించారు. ఇస్లాం ధర్మం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంది అని నేడు చేస్తున్న అసత్య ప్రచార ప్రభావం వల్ల, స్వామీజీ కూడా ఆయన పుస్తకంలో, ఇస్లాం ఉగ్రవాద ధర్మం అని వ్రాశారు. కాని తరువాత ఆయన, దైవప్రవక్త ముహమ్మద్ ﷺ చరిత్రను, ఆయన ﷺ పై అవతరించిన గ్రంథం, ఖుర్ఆన్ ను మరియు సహీహ్ హదీసులను అధ్యయనం చేశారు. అంటే ఇస్లాం ధర్మం యొక్క మూల గ్రంథాలను (scripture) అధ్యయనం చేసిన మీదట ఆయన మరో పుస్తకం, 'ఇస్లాం ఆతంక్ యా ఆదర్శ్' అనే పుస్తకాన్ని రచించారు. ఇందులో స్వామీజీ, ఆ 24 ఆయతుల జవాబు ఇచ్చారు - నేడు కొన్ని దుష్ట శక్తులు, ఖుర్ఆన్ లోని 24 ఆయతుల ద్వారానే ఉగ్రవాదం పెరుగుతుందని, వాటిని ఖుర్ఆన్ లో నుంచి తీసివేయాలని అంటున్నాయి - వాటికి స్వామీజీ ఇందులో సరిఅయిన సమాధానం ఇచ్చారు. వీరు ఇందులో ఏమన్నారంటే, ఆ ఆయతులను విడిగా చదవకూడదు, వాటి ముందూ వెనుకా ఉన్న సందర్భాలను, అవి అవతరించిన కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చదివితే, దాని అసలు అర్ధం సరిగ్గా తెలుస్తుంది. ఈ ఆయతుల పై ప్రజలకు ఉన్న

అపోహలను దూరం చేస్తూ, స్వామీజీ ఏమన్నారంటే, వాస్తవానికి ఈ ఆయతులు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం కాదు, దాన్ని అంతం చేస్తున్నాయి.

దీని అర్థం ఏమిటంటే, స్వామీజీ ముస్లింలను చూసి, లేదా పత్రికల్లో ఇస్లాం గురించి చదివి, తప్పుడు అపోహలకు గురయ్యారు. కాని ఎప్పుడైతే స్వామీజీ ఇస్లాం మూల గ్రంథాలు - ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసులను – అధ్యయనం చేశారో, ఆయనకు ఉన్న అపోహలు దూరం అయ్యాయి. అంతే కాదు ఆయన ఇస్లాం ధర్మం పట్ల ఎంతగా ఆకర్షితులయ్యారంటే, మరో పుస్తకాన్నే రచించారు. దీనిపై మేము స్వామీజీ ని అభినందిస్తున్నాము. ఆయనలాగే మన దేశ ముస్లిమేతర సోదరులు, సోదరీమణులు కూడా ఇస్లాంను దాని మూల గ్రంథాలు – ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసుల – ద్వారా అధ్యయనం చేస్తే, వారికి ఇస్లాంపై ఉన్న అసత్య అపోహలు దూరమవుతాయి మరియు వారు ఇస్లాం ధర్మాన్ని ద్వేషించరు. ఇంకా ఇలా చేసినచో, ఆ రోజు దూరంలో లేదు – ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఇస్లాం ధర్మాన్ని స్వీకరిస్తారు – ఇన్ షా అల్లాహ్ (అల్లాహ్ తలిస్తే). నేటి కాలంలో కానీ, పూర్వపు కాలంలో కానీ, ఒక మనిషి తప్పు చేసి, దాన్ని అందరి ముందు స్వీకరించడం మామూలు విషయం కాదు మరియు ఇది అందరి వల్ల సాధ్యం కాదు. నేను నా గురువు గారిని, మనిషి ఎప్పుడు

మహాత్ముడు అవుతాడు అని అడిగాను. మనిషి తాను చేసిన తప్పును ఒప్పుకొని, దాన్ని సరిదిద్దుకున్నప్పుడు మహాత్ముడవుతాడు అని మా గురువు గారు అన్నారు. ప్రతి మనిషి తప్పు చేస్తాడు. కాని అధిక శాతం ప్రజలు తమ తప్పును ఒప్పుకోరు, అంతేకాదు దాన్ని సరి అయినదిగా నిరూపించడానికి తమ పూర్తి జీవితాన్ని పణంగా పెడుతారు. తన తప్పును స్వీకరిస్తే, తన పరువు పోతుందని అనుకుంటాడు. కాని మహోన్నతుడైన అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్ లో ఇలా సెలవిస్తున్నాడు: "(ఓ ముహమ్మద్!) ఈ విధంగా పలుకు: ''ఓ అల్లాహ్! విశ్వ రాజ్యాధిపతీ! నీవు కోరినవారికి రాజ్యాధికారం ఇస్తావు. నీవు కోరినవారి నుండి రాజ్యాన్ని లాక్కుంటావు. నీవు కోరిన వారికి గౌరవమొసగుతావు. నీవు కోరిన వారిని పరాభవానికి గురి చేస్తావు. సమస్త మేళ్లూ నీ చేతిలోనే ఉన్నాయి. నిశ్చయంగా నీవు ప్రతి వస్తువుపైన అధికారం కలవాడవు." **(ఖుర్ఆన్, సూరా ఆలె ఇమ్రాన్, 3:26)** గౌరవమూ, పరాభవమూ కేవలం అల్లాహ్ చేతిలో ఉన్నాయి. అల్లాహ్ స్వామీజీ గారికి తప్పు ఒప్పుకునే ధైర్యం ప్రసాదించాడు. స్వామీజీ మహానుభావులు. ఇస్లాం ను పరాభవం చేయాలనే ప్రయత్నంలో ఉన్న మీడియా వారు కూడా స్వామీజీ లా మహాత్ములైతే, ప్రపంచం నుండి అతి తొందరలో ఉగ్రవాదం అంతం అవుతుంది, ఇన్ షా అల్లాహ్.

నేను స్వామీజీ గారిని చాలా వినయంతో విన్నవించుకోదలచినది ఏమిటంటే, అబ్దుల్లాహ్ బిన్ సలామ్ రజిఅల్లాహుఅన్హు యూదుల నాయకుడు అయినప్పటికీ, దైవప్రవక్త ﷺ గారిని చూసినప్పుడు (అంటే ప్రవక్త ﷺ నడవడికను, వ్యవహారాన్ని చూసినప్పుడు), ఇస్లాం స్వీకరించారు. స్వామీజీ గారు కూడా ఈ మార్గంలోనే ఉన్నారు. సర్వోన్నతుడైన అల్లాహ్ ఆయనకు ఇందులో సహాయ పడుగాక! మహోన్నతుడైన అల్లాహ్ మనందరినీ, ఆయన ఇష్టపడే సత్య ధర్మంపై తీసుకురావాలని నేను ప్రార్థిస్తున్నాను.

'ప్రపంచంలోని పెద్ద ధర్మాల వెలుగులో శాంతి సందేశం' అనే శీర్షిక మీద నేను చెప్పదలచుకున్నాను. అన్ని ధర్మాలలో, శాంతి గురించి బోధించబదిందా? మీరు దీనిపై చెప్పబోతున్నారా? అని నన్ను అనేక మంది ప్రశ్నించారు. నేను ఔనని అన్నాను. మీరు దీన్ని ప్రజల ముందు ఎలా నిరూపిస్తారు? అని కూడా అడిగారు. ఈ ప్రశ్నకు జవాబుగా నేను మీకు ఒక సిద్ధాంతాన్ని తెలియజేస్తున్నాను. ఏ ధర్మాన్ని అయినా మీరు తెలుసుకోవాలనుకుంటే, దాన్ని పరీక్షించాలంటే – ఆ ధర్మానికి చెందిన ప్రజలను చూడకండి, ఆ ధర్మానికి చెందిన పుస్తకాలను, గ్రంథాలను చదవండి. వాటిని అధ్యయనం చేశాక,

ఆ ధర్మం గురించి నిర్ణయం తీసుకోండి. ఎందుకంటే ఒక ధర్మాన్ని అనుసరించే వారు, ఆ ధర్మం ఆజ్ఞలను సరిగా ఆచరించరు. కొందరికైతే వారు అనుసరించే ధర్మం యొక్క గ్రంథాల పేర్లు గానీ, వాటిలో ఉన్న సందేశం గానీ సరిగ్గా తెలియదు. అందువల్ల ఏ ధర్మాన్ని అయినా తెలుసుకోవాలనుకుంటే లేదా పరీక్షించాలనుకుంటే – వాటి వాస్తవ (అసలు) గ్రంథాలు (పుస్తకాలు - scriptures) పఠించాలి మరియు అర్థం చేసుకోవాలి. ఇందుకు ఉదాహరణ మన స్వామీజీయే. ఆయన ఇస్లాం గురించి తెలుసుకోవడానికి, దాని అసలు గ్రంథాలు – ఖుర్ఆన్, సహీహ్ హదీసులు మరియు దైవప్రవక్త ﷺ జీవిత చరిత్రను చదివారు. అప్పుడు ఆయన ఇస్లాం ధర్మం అసలు బోధనలను తెలుసుకోగలిగారు. ఇస్లాం గురించి, దాని అసలు గ్రంథాలను అధ్యయనం చేసిన ప్రతి ఒక్కరు, చివరికి ఇదే నిర్ణయానికి వస్తారు!

## ప్రపంచపు పెద్ద ధర్మాలలో శాంతి సందేశం:

మొదట మనము హిందూ ధర్మం గురించి తెలుసుకుందాము. వాటి అసలు పుస్తకాలు అయిన వేదాల్లో చూస్తే, హిందూ పండితులను అడిగితే, మనకు తెలిసేది ఏమిటంటే – ప్రజలారా!

మీరందరూ సుఖ సంతోషాలతో, శాంతియుతంగా ఉండండి! అన్ని వేదాలలో ఇదే చెప్పబడింది. స్వామీజీ గారు కూడా తన సంబోధనలో 'ఓం శాంతి శాంతి శాంతి' అన్నారు. అంటే శాంతి అనే పదం ప్రతి చోట దొరుకుతుంది. హిందూ సోదరుల వ్యవహారంలో కూడా ప్రతి చోట శాంతి కనబడుతుంది. అందుకే నేను చెప్పదలిచింది ఏమిటంటే, ఏ ధర్మము అయిననూ శాంతినే బోధిస్తుంది, తీవ్రవాదాన్ని ఎంతమాత్రం కాదు!

అదే మనము బుద్ధ ధర్మ గ్రంథం అయిన, ------- చదివితే, అందులోని verse no 322 లో శాంతి అనే పదం ఉంది.

అదే విధంగా మనము సిక్కుల గ్రంథం గురు గ్రంథ్ లో చూస్తే, కనీసం 30 సార్లు శాంతి అనే పదం దొరుకుతుంది.

యూదులు మరియు క్రైస్తవుల ధార్మిక గ్రంథాల్లో కూడా అనేక సార్లు శాంతి అనే పదం ఉంది. దీని ద్వారా తెలిసింది ఏమిటంటే, ప్రతి ధర్మం శాంతినే బోధిస్తుంది మరియు ప్రజలను శాంతి వైపుకే పిలుస్తుంది.

## శాంతి స్థాపనలో ఇస్లాం చేసిన ప్రయాసం

ఇస్లాం ధర్మం శాంతి సందేశం ఇవ్వడమే కాక, దాన్ని ఎలా స్థాపించాలో కూడా వివరంగా తెలుపుతుంది. అంటే ఇస్లాం ధర్మం యొక్క మూల ఆధారం శాంతి అని తెలుస్తుంది. శాంతిని సమాజంలో స్థాపించే విధానాన్ని కూడా ఇస్లాం పూర్తిగా తెలియజేస్తుంది. ఇస్లాం ను సరిగ్గా అర్ధం చేసుకోవాలన్నా, దాన్ని సమాజంలో స్థాపించాలన్నా – ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసుల బోధనలను, సహాబా (దైవప్రవక్త ﷺ అనుచరులు) అర్ధం చేసుకున్న విధంగా ఇస్లాంను అర్ధం చేసుకోవడం అత్యావసరం. ఇస్లాం బోధించే శాంతి కేవలం బోధనల వరకే పరిమితం కాదు, దాన్ని అమలు చేయడం సులభం అని సహాబా నిరూపించారు. వారి రాజ్య కాలంలో వారు సమాజంలో శాంతిని పూర్తిగా స్థాపించి చూపించారు. ఇస్లాం చేసే దావాలు మరియు బోధనలు ఆచరించడం చాలా సులువు, అవి అసాధ్యం కానివి కావు. దీన్ని ఆచరించి చూపడం జరిగింది. నేను దాన్ని వివరంగా మీ ముందు ఉంచుతాను, ఇన్ షా అల్లాహ్ – నేను ఒక ముస్లింను. ఇస్లాం ద్వారా శాంతి ఎలా లభిస్తుందో మీకు తెలుపడం నా కర్తవ్యం. దైవప్రవక్త ﷺ పంపబడిన ప్రదేశం మక్కా, అది సౌదీ అరేబియలో దేశంలో ఉంది. దైవప్రవక్త ﷺ అక్కడ పంపబడిన సమయంలో (ప్రవక్తగా చేసి), అక్కడి ప్రజలు మరియు వారి మానసిక స్థితి గురించి

తెలుసుకోవడం చాలా అవసరం. అక్కడి ప్రజలు ప్రపంచంలో అత్యంత క్రూరమైన వారుగా పేరుపొందారు. వారు తమ సొంత సోదరులనే హత్య చేసేవారు. Encyclopedia of Britannica ప్రకారం, The alexander the great పూర్తి ప్రపంచాన్ని జయించాడు. అతడు ఈ ప్రదేశం నుండి వెళ్ళేటప్పుడు, ప్రజలు అతన్ని, మీరు రాజ్యం పూర్తి ప్రపంచంపై ఉంది, కావున ఈ ప్రదేశాన్ని కూడా మీరు పాలించవచ్చు కదా? అని అన్నారు. అప్పుడు అతడు ఏమన్నాడంటే – "ఇక్కడి వారు సమాజానికి పట్టిన చీడపురుగులు  (చెత్త - "Garbage of Community"), వీరిని పాలించడం నా వల్ల కాని పని – అని అన్నాడు. అరబ్ లోని ఈ ప్రాంతానికి రెండు వైపుల, రెండు పెద్ద సామ్రాజ్యాలు ఉండేవి. వాటి గురించి అప్పట్లో ఇలా అనబడేది - The most civilized counties on the face of the earth at that time. "అంటే ఆ

సమయంలో ఆ రెండు రాజ్యాలు ప్రపంచం మొత్తంలో ఉన్నతి చెందిన, నాగరికత చెందిన పెద్ద సామ్రాజ్యాలు. ఒకటి **ఫారస్**, రెండోది రోమ్. వారు తలిస్తే అరబ్ పై కూడా తమ శాసనం చేయగలరు. కాని వారు కూడా ఇక్కడి ప్రజలను – చీడ పురుగులు మరియు చెత్త – అని వదిలేశారు. వారిని శాసించడం గానీ, వారిలో మార్పు తేవడం గానీ అసంభవం అని

అందరూ ఒప్పుకున్నారు. ఇలాంటి ప్రదేశంలో అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ ﷺ ను పంపారు.

ఇలాంటి ప్రదేశంలో మరియు ఇలాంటి ప్రజల మధ్య దైవప్రవక్త ముహమ్మద్ ﷺ వచ్చారు. ఆయన ﷺ ప్రవర్తన మరియు బోధనలు, నీటి దగ్గర ఉండే వారిపై, నీటికి దూరంగా ఉండే వారిపై, అందరిపై ప్రభావం చూపాయి. నేను చెప్పేది ఏమిటంటే, ఆయన ﷺ తన వ్యక్తిత్వం ద్వారా అరబ్ నే కాదు, పూర్తి ప్రపంచాన్ని కుదిపి వేశారు !

ఇలాంటి అరబ్ ప్రజలను దైవప్రవక్త ﷺ పూర్తిగా మార్చి వేశారు. ప్రపంచపు చెత్త అనుకునే వారు తర్వాత సహాబా (ప్రవక్త ﷺ అనుయాయులు) గా ప్రఖ్యాతి చెందారు. దైవప్రవక్త ﷺ వారికి శాంతి సందేశం ఇవ్వడమే కాదు, శాంతిని స్థాపించి చూపించారు. మీరు ఒక మషీన్ ను ఇంటికి తీసుకు వస్తారు. వాషింగ్ మషీన్ లేదా గ్రైండర్ తీసుకు వస్తారు. దాన్ని ఎలా వాడాలో తెలియకపోతే, దాన్ని తెచ్చి ఎలాంటి లాభం ఉండదు. అలాగే మీ ముందు శాంతి సందేశం వచ్చింది, కాని దాన్ని సమాజంలో ఎలా స్థాపించాలో తెలియకపోతే, ఆ సందేశం వల్ల మీకు ఎలాంటి లాభం లభించదు. ఇస్లాం ధర్మం శాంతి సందేశాన్నే కాదు, దాన్ని అమలు చేసే,

స్థాపించే విధానాన్ని కూడా ప్రపంచానికి చూపించింది.

సహాబా (అరబ్ ప్రజలు) ఇస్లాం స్వీకరించక ముందు మార్గ విహీనతకు లోనై ఉండేవారు. వారికి ధర్మం గానీ, ప్రపంచం గానీ ఏదీ తెలియదు. కాని ఇస్లాం ధర్మం స్వీకరించాక, వారు స్వయంగా మారారు మరియు ఇతరులకు మార్గం చూపించే స్థాయికి ఎదిగారు. Simple logic ప్రకారం, అత్యంత దుష్టులుగా ఉన్న వారిపై ఖుర్ఆన్ మరియు సహీ హదీసులను వర్తింపజేస్తే (apply), వారు ప్రపంచంలోనే అత్యంత ఉత్తములుగా మారిపోయారు. వీరిని మార్చడం, దారిపై తీసుకురావడం, నాగరికత నేర్పడం అసాద్యం, అని ఆ కాలపు ప్రజలు అన్నారు. దైవప్రవక్త అలాంటి ప్రదేశంలో ఖుర్ఆన్ మరియు తన బోధనల ద్వారా శాంతిని స్థాపించారు మరియు వారి జీవితాలను మార్చి వేశారు. అల్లాహ్ సహాయంతో ప్రజలు అసంభవం అనుకున్న దాన్ని సంభవం చేసి చూపించారు. ఒకసారి జరిగిన దాన్ని (అంటే శాంతి స్థాపించడం), ఇంకోసారి చేయడంలో ఎలాంటి కష్టం ఉండదు. ఒకసారి దైవప్రవక్త ﷺ శాంతిని స్థాపించే పద్ధతిని ఆచరణాత్మకంగా చేసి చూపించారు, కావున దాన్ని మరల ఎంతటి దుర్భర స్థితిలోనైననూ స్థాపించడం సాధ్యం అవుతుంది. నేటి సమాజంలో

(కాలంలో) శాంతి స్థాపించాలంటే, దైవప్రవక్త ﷺ అమలు చేసిన విధానాన్ని – అంటే ఖుర్‌ఆన్ మరియు సహీహ్ హదీసు బోధనలను అవలంబిస్తే, ప్రపంచంలో శాంతి పునః స్థాపితం చేయవచ్చు, ఇన్ షా అల్లాహ్!

## శాంతి లో రెండు ప్రకారాలు:

శాంతిని రెండు భాగాలుగా విభజించవచ్చు. 1) వ్యక్తిగత శాంతి (Individual peace), 2) సామాజిక శాంతి (Society peace). దీన్నే మనశ్శాంతి (inner peace) మరియు బాహ్య శాంతి (External peace) అని కూడా అనవచ్చు. ఒక వ్యక్తికి బాహ్య శాంతి లభించిననూ, మనశ్శాంతి (లోపలి శాంతి) లభించనిచో, అతని పూర్తి శాంతి లభించనట్లే అవుతుంది. అదే విధంగా ఒక మనిషికి మనశ్శాంతి (లోపలి శాంతి) లభించిననూ, బాహ్య శాంతి లభించకపోతే, అతడు కూడా అసంపూర్తి శాంతి (Incomplete peace)కి గురి అవుతాడు. అందుకే మానవునికి పూర్తి శాంతి లభించాలంటే, అతడి మనసు మరియు అతడు జీవిస్తున్న సమాజం, రెండిటిలో శాంతి అవసరం.

## 1) మనశ్శాంతి (లోపలి శాంతి) సాధనాలు:

శాంతి ముందుగా మన స్వయంతో మొదలవుతుంది. ఆ తరువాత మన ఇంటివారికి శాంతి లభిస్తుంది. ఆ తర్వాత అతని ఇరుగు పొరుగు వారు శాంతి పొందుతారు. ఆ తర్వాత బస్తీ వారు శాంతి పొందుతారు. ఆ తర్వాత ఆ ప్రదేశం వారు, ఆ దేశం వారు – ఇలా మెల్లి మెల్లిగా శాంతి పూర్తి ప్రపంచంలో స్థాపించబడుతుంది. దీని ద్వారా తెలిసింది ఏమిటంటే, ముందుగా మనిషిలో శాంతి ఉండాలి. ఒక సిద్ధాంతాన్ని పూర్తిగా అమలు చేస్తే (మాటల ద్వారా, కర్మల ద్వారా), శాంతి స్థాపించడం సులభం అవుతుంది. దీన్నే దైవగ్రంథమైన పవిత్ర ఖుర్ఆన్ ఇలా బోధిస్తుంది, మనిషికి మనశ్శాంతి (inner peace) మూడు విషయాల ద్వారా లభిస్తుంది, అవి: 1. అల్లాహ్ పై విశావాసం (తౌహీద్ - ఏకదైవారాధన), 2. దైవప్రవక్త ముహమ్మద్ ﷺ పై విశ్వాసం, 3. అంతిమ దినం (ప్రళయం) పై విశ్వాసం.

1. **అల్లాహ్ పై విశ్వాసం (తౌహీద్, ఏకదైవారాధన)**

అన్నిటికంటే ముందు ఏకదైవారాధన (తౌహీద్) వస్తుంది. శాంతి స్థాపన కోసం ఇది ఒక మూలమైన ఆధారం. అంటే అల్లాహ్ ఒక్కడే అని విశ్వసించడం.

ఒకవేళ మనిషి తనను పుట్టించిన వారు, పోషించే వారు అనేకం అని విశ్వసిస్తే, అతడికి మానసిక శాంతి (Mental peace) లభించదు. ఇది లభించాలంటే, పూర్తి సృష్టిని మరియు మానవ జాతిని సృష్టించినవాడు ఒక్కడే, అని విశ్వసించడం తప్పనిసరి. పవిత్ర ఖుర్ఆన్ లో మనిషికి మానసిక శాంతి ఎలా లభిస్తుందో తెలియజేయబడింది: "అల్లాహ్ ఒక ఉదాహరణ ఇస్తున్నాడు: ఒక (బానిస) వ్యక్తి ఉన్నాడు. అతను విరుద్ధ భావాలు గల అనేకమంది భాగస్వాముల క్రింద ఉన్నాడు. రెండవ వ్యక్తి ఒక్కనికే చెందినవాడు (ఒక యజమానికి చెందిన బానిస). వారిద్దరూ సమానులవుతారా? ప్రశంసలన్నీ అల్లాహ్ కొరకే. కాని వారిలో చాలా మంది తెలియనివారు." **(ఖుర్ఆన్, సూరా జుమర్, 39:29)** ఈ ఆయతు ద్వారా అల్లాహ్ పూర్తి మానవ జాతిని ప్రశ్నిస్తున్నాడు? ఒక మనిషికి అనేక మంది యజమానులు (boss) ఉంటే, ఒక యజమాని ఒక పని చేయమని ఆదేశిస్తాడు, మరో యజమాని మరో పని చేయమని ఆదేశిస్తాడు, అప్పుడు అతని పరిస్థితి ఏమిటి? ఒక యజమాని విశ్రాంతి తీసుకో అని అంటాడు, మరొకడు పని చేయమని అంటాడు- ఇలా అతడు (బానిస) అన్ని వేళలా దువిధకు లోనవుతాడు. దీనికి విరుద్ధంగా మరో మనిషికి (బానిసకు) ఒకే యజమాని ఉంటాడు. కావున అతనికి

(బానిసకు) ఒకే యజమాని ఆదేశం పాలించవలసి ఉంటుంది. అతని జీవితంలో శాంతి మరియు సుఖం ఉంటుంది. వాస్తవానికి ప్రశంసలన్నీ ఒకే ఒక్కడైన అల్లాహ్ కొరకు, కాని అనేక మంది దీన్ని విశ్వసించరు. అనేక సృష్టికర్తలు ఉన్నారని విశ్వసించే వానికి, అంత మంది సృష్టికర్తలను మెప్పించటానికి చాలా కష్ట పడాల్సి ఉంటుంది. తత్కారణంగా అతడి మానసిక శాంతి (Mental peace) నాశనమవుతుంది. అతడు కష్టాల్లో పడిపోతాడు. దైవగ్రంథమైన ఖుర్ఆన్ లో, దైవప్రవక్త యూసుఫ్ అలైహిస్సలాం గారు ఈ విషయాన్ని ఇంకా మంచిగా వివరించారు: "ఓ కారాగార సహచరులారా! అనేక మంది విభిన్న ప్రభువులు మేలా? లేక సర్వాధిక్యుడైన ఒక్క అల్లాహ్ మేలా? (మీరే చెప్పండి!)” **(ఖుర్ఆన్, సూరా యూసుఫ్, 12:39)**

కష్టాలను దూరం చేసే దేవుడు ఒకడు, రోగాలను నయం చేసే దేవుడు ఒకడు, వర్షం కురిపించే దేవుడు ఒకడు, పోషించే దేవుడు ఒకడు – ఇలా ప్రతి విషయానికి ఒక దేవుడు ఉండడం మేలా, లేక వీటన్నిటికీ ఒకే ఒక్క శక్తిమంతుడైన దేవుడు మేలా? ఒక మనిషిపై ఒకే సారి ఎన్నో కష్టాలు, ఆపదలు వస్తాయి. ఇలాంటి సమయంలో అనేక దేవుళ్ళ విశ్వాసం కలిగి ఉన్న మనిషి, వారందరినీ ఒకే సమయంలో సంతోషపరచలేక మానసిక అశాంతికి

గురి అవడం ఖాయం. కనుక మానసిక శాంతి లభించాలంటే, అందరి సృష్టికర్త ఒకే ఒక్కడు అని విశ్వసించడం తప్పనిసరి. కావున అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "ఒకవేళ భూమ్యాకాశాలలో అల్లాహ్ గాక ఇతర దేవుళ్ళు కూడా ఉండి ఉంటే ఈ రెండింటిలో అరాచకం ఏర్పడేది. కాబట్టి సింహాసనానికి (అర్షకు) అధిపతి అయిన అల్లాహ్ వారు కల్పించే భాగస్వామ్య (షిర్క్) విషయాలన్నింటికీ అతీతుడు, పవిత్రుడు." **(ఖుర్ఆన్, సూరా అంబియా, 21:22)** దీనివల్ల తెలిసింది ఏమిటంటే, ఈ సృష్టికి అనేక సృష్టికర్తలు ఉన్నచో, వారి మధ్య విభేదాలు ఉత్పన్నమై, సృష్టి అంతా నాశనం అయిపోతుంది.

ఈ సృష్టిలో ఉన్న 100 బిలియన్ (Galaxies) గాలక్సీలు ప్రశాంతంగా తమ తమ చోట ఉన్నాయి. ఒకవేళ ఈ సృష్టికి ఒక్క దేవుడు కాక, అనేక దేవుళ్ళు ఉంటే, ఇవన్నీ ఎప్పుడో అంతమై పోయేవి. వీటన్నిటినీ నడిపేవాడు ఒకే ఒక్కడు అని అర్థమైపోయింది. తౌహీద్ (ఏకదైవారాధన) ప్రపంచ శాంతికి మరియు మానవ శాంతికి చాలా అత్యవసరం. ప్రపంచంలో శాంతి కోసం మనిషి తౌహీద్ (ఏకదైవారాధన) పై ఉండటం అవశ్యం. మనందరినీ సృష్టించినవాడు ఒకే ఒక్కడు అని విశ్వసించడం చాలా చాలా అవసరం. అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా

సెలవిచ్చాడు: "అల్లాహ్ ఎవరినీ కొడుకుగా చేసుకోలేదు. ఆయనతోపాటు ఇంకొక ఆరాధ్య దేవుడు కూడా (భాగస్వామిగా) లేడు. ఒకవేళ అలాంటిదేదైనా ఉంటే ప్రతి దేవుడూ తాను సృష్టించిన సృష్టితాలను వేరుగా తీసుకుని వేరయిపోయేవాడు. ఒకడు ఇంకొకనిపై దండయాత్ర చేసేవాడు. వారు అల్లాహ్‌కు ఏ లక్షణాలను ఆపాదిస్తున్నారో వాటికి ఆయన అతీతుడు, పవిత్రుడు." **(ఖుర్ఆన్, సూరా మోమినూన్, 23:91)** తెలిసింది ఏమిటంటే, ప్రపంచ శాంతి మరియు మానవుని మనశ్శాంతి కొరకు అల్లాహ్ ఒక్కడే అనే విశ్వాసం కలిగి ఉండటం అత్యవసరం.

## ఇతర ధార్మిక పుస్తకాల్లో దేవుడు ఒక్కడే అన్న సాక్ష్యాలు మరియు అల్లాహ్ పేరు ప్రస్తావన

అన్ని మత గ్రంథాల్లో దేవుడు ఒక్కడే అని ఉంది. ఉదాహరణకు హిందూ మత గ్రంథాల్లో – రిగ్వేద్ 1వ పుస్తకం, హిమ్ నెం. 164, verse నెం 46 లో మరియు యజుర్వేద్ 30వ పుస్తకం, verse నెం 3 లో మరియు యజుర్వేద్ చాప్టర్ నెం 40, verse నెం 8 & 9 లో ఇలా ఉంది - --------------- హిందూ ధార్మిక గ్రంథాల్లో, మనల్ని సృష్టించినవాడు ఒక్కడే, ఆ ఒక్కడు తప్ప

ఎవరూ కాదు, అని ఉంది. బుద్ధిజీవులు మనల్ని సృష్టించినవాడు ఒక్కడే అని విశ్వసిస్తారు. ఆకాశాన్ని, భూమిని, గాలిని, నీటిని పూజించేవారు అంధకారంలో ఉన్నారని చెబుతున్నాయి. ఒక్కడైన అల్లాహ్ ను వదిలి, అతని సృష్టితాలను పూజించేవాడు అంధకారంలో ఉన్నాడు. స్వయంగా తమ చేతులతో చేసిన వాటిని పూజించేవారు, వీరికంటే ఘోరమైన అంధకారంలో ఉన్నారు. ఇలా స్వయంగా తమ ఆరాధ్యులను చేసుకోవడం, ప్రపంచపు ఏ ధార్మిక గ్రంథంలోనూ లేదు. అందరినీ సృష్టించిన వాడు మరియు అందరి ఆరాధ్యుడు ఒక్కడే అని ప్రతి ధార్మిక గ్రంథం చాటి చెబుతుంది.

ఇదే విధంగా గురుగ్రంథ్ లో కూడా మొదటి మంత్రాలో, 'మనందరినీ సృష్టించిన వాడు ఒక్కడే' అని ఉంది. కావున సిఖ్ మతం ప్రకారం అల్లాహ్ ఒక్కడే.

క్రైస్తవ మతాన్ని చూస్తే, బైబిల్ లోని, Deuteronomy లో, చాప్టర్ నెం 6, verse నెం 4 లో ఇలా ఉంది, "ఓ ఇస్రాయీల్ వారలారా వినండి! మా ప్రభువూ, మీ ప్రభువూ ఒక్కడే." ఇదే విధంగా, బైబిల్, Gospel of Mark లో, చాప్టర్ నెం 12, verse నెం 29 లో ఇలా ఉంది, "ఓ బనీ ఇస్రాయీల్ వారలారా వినండి! మా ప్రభువూ, మీ ప్రభువూ ఒక్కడే."

ఈ ఒక్క ఆరాధ్యుడు ఎవడు? అతడే అల్లాహ్. అల్లాహ్ అనే పదం ఇతర మత గ్రంథాల్లో కూడా ఉంది. క్రైస్తవుల ధార్మిక గ్రంథంలో అల్లాహ్ పేరు ఇలా ఉంది - ------------ ఇదే విధంగా రిగ్వేద్, పుస్తకం 9, హిమ్ నెం 67, verse నెం 30 లో అల్లాహ్ పదం ఇలా ఉంది – “---------“ ఇదే విధంగా గురు గ్రంథ్ లో దాదాపు 20 సార్లు అల్లాహ్ పేరు ఉంది.

## అల్లాహ్ లక్షణాలు మరియు వాటి పరిచయం

ప్రపంచంలోని అన్ని పెద్ద ధర్మాలు, అల్లాహ్ ఒక్కడే అని చాటుతున్నాయి. కాని ఆ ఒక్కడు ఎవడు అనేదే ప్రశ్న? అతని వివరాలు ఏమిటి? మమ్మల్ని పుట్టించిన వాడు ఎవడు? నేను ఎక్కడ నుండి వచ్చాను అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది? ఈ ప్రశ్నలన్నిటికీ జవాబు పవిత్రమైన ఖుర్ఆన్ లో ఉంది. ఆ ఒక్కడైన సృష్టికర్త ఎవడు అని తెలుసుకోవాలనుకుంటే, ఖుర్ఆన్ అధ్యయనం తప్పనిసరి. ఆ ఒక్క అల్లాహ్ ఎందుకు? ఇతరులు ఎందుకు కారు? దీని జవాబు కూడా ఖుర్ఆన్ లో దొరుకుతుంది. ఉదాహరణకు అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: “(ఓ ముహమ్మద్ ﷺ!) వారికి ఇలా చెప్పు: ఆయన అల్లాహ్ (నిజమైన ఆరాధ్యుడు)

ఒక్కడు. అల్లాహ్ నిరపేక్షాపరుడు. (ఏ అక్కరా లేనివాడు). ఆయన (ఎవరినీ) కనలేదు. ఆయన (కూడా) ఎవరికీ పుట్టిన వాడు కాడు. ఆయనకు సరిసమానుడు (పోల్చదగినవాడు) ఎవడూ లేడు." **(ఖుర్ఆన్, సూరా ఇఖ్లాస్, 112:1-4)**

ఇదే విధంగా అల్లాహ్ ఖుర్ఆన్ లో మరో చోట ఇలా సెలవిచ్చాడు: "నిశ్చయంగా నేనే అల్లాహ్ ను. నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు. కాబట్టి నువ్వు నన్నే ఆరాధించు. నన్ను జ్ఞాపకం చేయటానికి నమాజును నెలకొల్పు." **(ఖుర్ఆన్, సూరా తాహా, 20:14)**

అల్లాహ్ గురించి దైవగ్రంథమైన ఖుర్ఆన్ లో వివరంగా, స్పష్టంగా తెలియజేయబడినట్లు, మరే ధార్మిక గ్రంథంలో వివరించబడలేదు. అంటే – అల్లాహ్ యొక్క పేర్లు, లక్షణాలు, కార్యాలు, అల్లాహ్ కు చేయబడే ఆరాధనలు – అన్నీ స్పష్టంగా వివరించబడ్డాయి. మనిషికి తన అసలైన సృష్టికర్త ఒకే ఒక్కడు అని తెలిసినప్పుడు, అతనికి మానసిక శాంతి లభ్యమవుతుంది. అంతే కాక, ఆ ఒక్కడైన అల్లాహ్ ఎవరు అనేది తెలుసుకుంటే, అతనికి మానసిక శాంతి తో పాటు మనశ్శాంతి కూడా లభ్యమవుతుంది. అన్ని ధార్మిక గ్రంథాల్లో సృష్టికర్త ఒక్కడే అని మాత్రమే ఉంది, కాని ఆ ఒక్కడు ఎవడు అనేది ఖుర్ఆన్ లో మాత్రమే వివరంగా ఉంది. ఒక

మనిషికి తన తండ్రి ఒక్కడే అని తెలుసు, కాని ఆ ఒక్కడు ఎవడు అనేది తెలిస్తే, అతనికి మనశ్శాంతి లభిస్తుంది. ఆ ఒక్కడైన ఆరాధ్యుడు అల్లాహ్ యే నని ఖుర్ఆన్ నిగూఢపరుస్తుంది: అల్లాహ్ ఇలా ప్రవచించాడు: "అల్లాహ్ (మాత్రమే నిజానికి ఆరాధ్య దైవం). ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేనే లేడు. ఆయన సజీవుడు; అన్నింటికీ మూలాధారం. ఆయనకు కునుకు గానీ, నిద్రగానీ పట్టదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయన అధీనంలో ఉంది. ఆయన అనుమతి లేకుండా ఆయన సమక్షంలో సిఫారసు చేయగలవాడెవడు? వారికి ముందు ఉన్న దానినీ, వెనుక ఉన్న దానిని కూడా ఆయన ఎరుగు. ఆయన కోరినది తప్ప ఆయనకున్న జ్ఞానంలోని ఏ విషయమూ వారి గ్రాహ్యపరిధిలోకి రాదు. ఆయన కుర్చీ వైశాల్యం భూమ్యాకాశాలను చుట్టుముట్టి ఉంది. వాటిని రక్షించటానికి ఆయన ఎన్నడూ అలసి పోడు. ఆయన సర్వోన్నతుడు, గొప్పవాడు." **(ఖుర్ఆన్, సూరా బఖరహ్, 2:255)** అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు లేడు. ఇలా ఎందుకు? **దీని మొదటి కారణం : 1.** అతడు "అల్ హయ్యి" సజీవుడు. (స్వామీజీ అన్నట్టు, ఆ ఒక్క ఆరాధ్యుడు ఎప్పటికీ సజీవంగా ఉండటం అవసరం, లేకుంటే (ఒకవేళ అతను మరణిస్తే) ఈ సృష్టిని ఎవరు చూస్తారు లేదా

పాలిస్తారు? ఆ ఆరాధ్యుడు, ఈ మానవ జాతి రాక ముందు కూడా ఉండాలి, వచ్చాక కూడా ఉండాలి మరియు వీరు అంతమయ్యాక కూడా ఉండాలి.ఇదే విషయాన్ని గురించి అల్లాహ్ ఖుర్ఆన్ లో మరో చోట ఇలా సెలవిచ్చాడు: "భూమండలంపై ఉన్న వారంతా నశించి పోవలసిన వారే. ఎప్పటికీ మిగిలి ఉండేది ఘనత, గౌరవం గల నీ ప్రభువు అస్తిత్వం మాత్రమే." **(ఖుర్ఆన్, సూరా రహ్మాన్, 55:26-27).**
**రెండో కారణం: 2.** "అల్ ఖయ్యూమ్" ఆ ఆరాధ్యుడు (అల్లాహ్) పూర్తి సృష్టిని పాలించేవాడై ఉండాలి. అతడు ఎవరి ద్వారా నైనా పుట్టించబడితే, అతణ్ణి ఇతరులు పాలిస్తున్నట్లు అవుతుంది. అతనికి భార్య ఉంటే, అతడు ఆమె ద్వారా పాలించబడినట్లు అవుతుంది. అతనికి సంతానం ఉంటే, అతడు ఇంకొకరిపై ఆధార పడినట్లు అవుతుంది. ఈ బలహీనతలు అతనికి (అల్లాహ్ కు) ఉండకూడదు. అంతే కాదు అతనికి సృష్టిని స్థాపించే, పాలించే శక్తి ఉండాలి. అప్పుడే ఆ ఆరాధ్యడు, నిజమైనవాడు, ఒక్కడు మరియు అందరి ఆరాధ్యుదు అవగలడు. ఒక మనిషి ఠక్కున లేచి, నేనే అల్లాహ్ ను, మీ ఆరాధ్యుడను అని అనలేడు. ఒక మామూలు మనిషి ఇలా అనడం సబబు కాదు. నేటి కాలంలో కొందరు మేము మీ అందరి ఆరాధ్యులం అని దావా చేసిన వారున్నారు. కాని ఇలాంటి బూటకపు ఆరాధ్యులకు

అమెరికాలో వీసా దొరకదు. ఒక ఆరాధ్యుడు (అల్లాహ్) వీసా పై ఆధారపడటం ఊహించండి. ఇది ఎలా సాధ్యం? అసలైన ఆరాధ్యుడు (అల్లాహ్) 'అల్ ఖయ్యూమ్' – అంటే పూర్తి సృష్టిని స్థాపించినవాడు మరియు పాలించేవాడు. **మూడో కారణం: 3.** "అతనికి నిద్ర కాదు కదా, కునుకు కూడా రాదు" – 'తన ఆరాధ్యునికి నిద్ర కాదు, కునుకు కూడా రాదు అని తెలిసినప్పుడు, మనిషికి ఒక విధమైన సంతృప్తి కలుగుతుంది. ఎందుకంటే, తనకు ఏ రాత్రి సమయంలోనైనా ఆపద గానీ, అవసరం గానీ కలగవచ్చు. తన ఆరాధ్యుడు (అల్లాహ్) నిద్రపోడు, ఎల్లప్పుడూ తన దుఆ (ప్రార్థన) వినటానికి సిద్ధంగా ఉంటాడు, అంటే ఇక ఆ మనిషి ఏ సమయంలోనైనా, తన ప్రభువును దుఆ చేయడానికి సంకోచించడు. **నాలుగో కారణం: 4.** "భూమ్యాకాశాలలో ఉన్నదంతా అతనిదై ఉండాలి" – మనిషికి ఏదైనా ఆపద వచ్చినప్పుడు, అంటే తుఫాను, భూకంపం వచ్చినప్పుడు, నా ప్రభువు (అల్లాహ్) దీని నుండి నన్ను కాపాడుతాడు, ఎందుకంటే భూమ్యాకాశాలలో ఉన్నదంతా అతని ఆధీనంలోనే ఉంది అనే భావన ఉన్నప్పుడు, మనిషి దుఆ చేసి సంతృపి చెందుతాడు. మా ముస్లిమేతర సోదరులు కూడా మాలాగే (ముస్లిముల్లా) అల్లాహ్ పై భారం వేసి దుఆ చేసి నిశ్చింతగా ఉండాలనేదే మా అభిలాష. **ఐదో**

**కారణం: 5.** "ఒక్కడైన ఆ అల్లాహ్ ఎలా ఉండాలంటే, అతని అనుజ్ఞ లేనిదే ఆకు కూడా కదలకూడదు" – అతని అనుజ్ఞ లేనిదే ఎవ్వరూ సిఫారసు చేయకూడదు. ఇలాంటి విశ్వాసం అల్లాహ్ పై ఏర్పడితే, ఇక మనిషికి ఎవరి పై ఆధారపడే అవసరం ఉండదు. మనిషి పూర్తిగా అల్లాహ్ పై భారం వేస్తాడు మరియు అల్లాహ్ నే నమ్ముకుంటాడు. అల్లాహ్ తప్ప ఎవరిపై ఆధారపడడు. అల్లాహ్ ముందు ఎవరి మాట చెల్లదని అతనికి పూర్తి విశ్వాసం కలగాలి. ఒకవేళ అల్లాహ్ తలిస్తే ఎవరైనా అతని ముందు సిఫారసు చేయగలరు అనే నమ్మకం కలిగి ఉండాలి. **ఆరో కారణం: 6.** "మీరు పిలిచే దేవుడు మీ పిలుపును విననప్పుడు, మీ ఆపదను, కష్టాన్ని ఎలా దూరం చేయగలడు?" అల్లాహ్ ఇప్పటి వరకు ఏమయిందో, ఇప్పుడు ఏం జరుగుతుందో మరియు ఏం జరగబోతుందో అన్నీ తెలిసి ఉండాలి. తనపై ఇంతకు ముందు ఏం జరిగిందో అల్లాహ్ కు తెలిసి ఉండాలని మనిషి కోరుకుంటాడు. అలా కాని పక్షంలో మనిషికి ప్రతిసారి తన గురించి తన ఆరాధ్యుని ముందు మళ్ళీ మళ్ళీ చెప్పాల్సి వస్తుంది. మళ్ళీ మళ్ళీ చెబితే, వినేవానికి మరియు చెప్పేవానికి ఇద్దరికీ విసుగుపుడుతుంది. అందుకే అల్లాహ్ మన గతాన్ని, ప్రస్తుతాన్ని మరియు భవిష్యత్తును తెలిసి ఉండాలి. ఇలాంటి ఆరాధ్యున్ని

(అల్లాహ్ ను) మొరపెట్టుకుంటే, ఆరాధిస్తే మనకు మానసిక శాంతి తప్పకుండా లభిస్తుంది. **ఏడవ కారణం: 7.** "అల్లాహ్ జ్ఞానాన్ని మానవుడు ముందుగా తెలుసుకోకూడదు" – అలా జరిగితే మనిషి అహంకారానికి గురవుతాడు. అల్లాహ్ జ్ఞాన్నాని ఎవరూ తెలుసకోకూడదు. అల్లాహ్ తలిస్తే తప్ప, అది కూడా అతను తెలిపినంత మాత్రమే. అల్లాహ్ తాను తలచినది, ఈ దివ్య గ్రంథమైన ఖుర్ఆన్ ద్వారా తన ప్రవక్త ముహమ్మద్ ﷺ కు తెలిపాడు. ఇలా తెలుపడం వల్ల మనిషికి తన ప్రభువును ఎలా సంతోషపెట్టాలో తెలుస్తుంది, తద్వారా మనిషి తన ప్రభువును సంతోషపెట్టి, ఆపద సమయంలో అతని (అల్లాహ్) సహాయాన్ని అర్థించగలుగుతాడు. అల్లాహ్ ను సంతోషపెట్టే విధానం తెలుసుకోవాలనుకుంటే, దైవ గ్రంథమైన ఖుర్ఆన్ మరియు సహీ హదీసులను అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఇలా అల్లాహ్ ను సంతోషపెట్టే మరియు దుఃఖ పెట్టే విషయాలు మనకు తెలిసినచో, మనం ఎల్లప్పుడూ అల్లాహ్ ను సంతోషపెట్టి, శాంతి సుఖాలను పొందవచ్చు.

**ఎనిమిదవ కారణం: 8.** "అల్లాహ్ కుర్చీ భూమ్యాకాశాలను ఆవహించి ఉంది" – అల్లాహ్ ప్రతి చోట ఉన్నాడని కొందరు అంటారు. అల్లాహ్ మన మనసులో ఉన్నాడు, మస్జిద్ లో ఉన్నాడు అని అంటారు. వాస్తవానికి అల్లాహ్ తన సింహాసనంపై

ఉన్నాడు. అల్లాహ్ ఎంత పెద్దవాదంటే, ఈ సృష్టి అతనికి సరిపోదు. అల్లాహ్ సింహాసనం ఎంత పెద్దగా ఉందో, దైవప్రవక్త ﷺ వివరించారు: "ఒక పెద్ద ఎడారిలో పెట్టిన ఒక చిన్న ఉంగరం ఎలాగో, అల్లాహ్ సింహాసనం ముందు సప్తాకాశాలు (సృష్టి అంతా) అలాగే." **(---------)** ఈ సృష్టి ఎంత పెద్దది? ఇందులో 100 బిలియన్ గాలక్సీలు (galaxies) ఉన్నాయి. ప్రతి గాలక్సీ లో 200 బిలియన్ నక్షత్రాలు ఉన్నాయి. ప్రతి నక్షత్రంతో పాటు వందల గ్రహాలు తిరుగుతున్నాయి. ఈ గ్రహాల్లోనే భూమి ఒకటి. ఇందులో మనము ఉంటున్నాము. ఒక పెద్ద మైదానంలో చిన్న ఉంగరం ఎలాంటిదో, అల్లాహ్ సింహాసం ముందు ఈ గాలక్సీలు అన్నీ అలాంటివే. దీని ద్వారా తెలిసింది ఏమిటంటే, అల్లాహ్ ముందు, అతని సింహాసనం ముందు ఈ సృష్టి విలువే లేదు. అందుకే స్వామీజీ కూడా, అల్లాహ్ ను భూమి మీద ఎందుకు వెతుకుతున్నారు అని అన్నారు. అల్లాహ్ తన సింహాసనం పై ఆసీనుడై ఉన్నాడు. అల్లాహ్ స్వయంగా తన గురించి ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "ఆ కరుణామయుడు అర్ష్ (సింహాసనం) పై ఆసీనుడై ఉన్నాడు." **(ఖుర్ఆన్, సూరా తాహా, 20:5)** కరుణామయుడు (అల్లాహ్) అర్ష్ (సింహాసనం) పై ఆసీనుడై ఉన్నాడు, కాని అతని (అల్లాహ్) జ్ఞానం ప్రతి చోట ఉంది. మూసా

అలైహిస్సలాం అల్లాహ్ తో ఇలా అన్నారు: "నా ప్రభూ! నాకు నీ దర్శనం కలిగించు. నేను ఓ సారి నిన్ను చూస్తాను" **(ఖుర్ఆన్, సూరా ఆరాఫ్, 7:143),** అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు, "ఎట్టి పరిస్థితిలోనూ నువ్వు నన్ను చూడలేవు." మూసా అలైహిస్సలాం గారు, నేను ఎలాగైనా మిమ్మల్ని చూడాల్సిందే అని పట్టుబట్టారు, అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు: "అయితే అదిగో! ఆ కొండ వైపు దృష్టిని సారించు. అది గనక యథాస్థితిలో ఉండగలిగితే నువ్వు కూడా నన్ను చూడగలుగుతావు." ఆ తరువాత అతని ప్రభువు తేజస్సు ఆ కొండపై ప్రసరించగానే ఆ తేజస్సు దాన్ని తుత్తునియలు చేసేసింది. మూసా స్పృహ తప్పి పడిపోయాడు. **(ఖుర్ఆన్, సూరా ఆరాఫ్, 7:143),** దీని ద్వారా తెలిసింది ఏమిటంటే, ఈ భూమికి గానీ, దీనిలోని కొండలకు గానీ, అల్లాహ్ తేజస్సును భరించే శక్తి లేదు. కాని మూర్ఖులైన ప్రజలు అల్లాహ్ భూమిపై వస్తాడు అని అంటారు. భూమిపై గల శక్తివంతమైన హిమాలయా కొండలను చూడండి. దీని పటిష్టతను చూస్తే, ఆశ్చర్యం వేస్తుంది. అల్లాహ్ సృష్టించినవే, ఇంత శక్తిమంతంగా ఉంటే, వీటిని సృష్టించిన అల్లాహ్ ఎంత శక్తిమంతుడై ఉంటాడో ఊహించండి! అందుకే నేను చెప్పింది ఏమిటంటే, మనిషికి శాంతి ఎప్పుడు

లభిస్తుంది? తన ప్రభువు, సృష్టి కర్త గురించి పూర్తిగా తెలిసినప్పుడే, మనిషికి శాంతి లభిస్తుంది. తన ప్రభువు గురించి వివరంగా తెలుసుకోవాలనుకుంటే, ఖుర్ఆన్ మరియు దైవప్రవక్త ﷺ సహీ హదీసుల ద్వారానే సాధ్యమవుతుంది.

మొట్టమొదటగా మన ప్రభువు ఒక్కడై ఉండాలి. ఆ ఒక్కడైన ప్రభువు గురించి పూర్తిగా, వివరంగా తెలిసి ఉండాలి. ఆ తరువాత అతని పేర్లు మరియు అతని లక్షణాలు పూర్తిగా తెలిసి ఉండాలి. ఈ విషయాలన్నీ కేవలం ఖుర్ఆన్ మరియు సహీ హదీసులలో లాభిస్తాయి. ఇవన్నీ తెలిశాక, మనిషికి మానసిక శాంతి లభిస్తుంది. అందుకే యూసుఫ్ అలైహిస్సలాం ఇలా అన్నారు: “అనేకమంది విభిన్న ప్రభువులు మేలా? లేక సర్వాధిక్యుడైన ఒక్క అల్లాహ్ మేలా?” **(ఖుర్ఆన్, సూరా యూసుఫ్, 12:39)**

## 2: ముహమ్మద్ ﷺ ప్రవక్త నిర్ధారణ

## ముహమ్మద్ ﷺ పూర్తి మానవజాతి కొరకు పంపబడ్డ ప్రవక్త

మన ప్రభువు (సృష్టికర్త, అల్లాహ్) ఒక్కడై ఉండాలి. కాని అతను ఎలాంటివాడు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది? ప్రతి మనిషి తనకు తోచిన

విధంగా అల్లాహ్ గురించి ఊహిస్తాడు, తత్కారణంగా అందరి మధ్య భేదం ఏర్పడుతుంది. దీని వల్ల ప్రజల్లో మానసిక శాంతి అంతమైపోతుంది. ఈ విభేదాలు అంతం చేయడానికి అల్లాహ్ ప్రజల్లోనే, ఒకడిని తాను, ఎంపిక చేసి వారి మధ్య తన ప్రవక్తగా నియమించి పంపుతాడు. ఆ ప్రవక్తకు తన ఇష్టా అయిష్టాలను తెలియజేసి పంపుతాడు. అందువల్ల మనము ఆ దైవప్రవక్త బోధనలను అనుసరిస్తే, మనకు శాంతి, సుఖాలు లభ్యమవుతాయి. ఈ పని కోసం అల్లాహ్ ఎందరో ప్రవక్తలను పంపాడు. వీరిలో అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ ﷺ. ఆయనపై ఖుర్ఆన్ అవతరించింది. ఈ ఖుర్ఆన్ ను అర్థం చేసుకోవడానికి, అల్లాహ్ ఆయనతో పాటు సహీ హదీసులను కూడా పంపాడు. దైవప్రవక్త ముహమ్మద్ ﷺ పై అవతరించిన వాటిని పూర్తిగా అధ్యయనం చేసి, అమలు కూడా చేస్తే, మనకు అల్లాహ్ పరిచయం లభిస్తుంది మరియు అల్లాహ్ ఇష్టా అయిష్టాలు కూడా తెలుస్తాయి. మానవులను సృష్టించిన వాడికి, వారికి ఏది మంచిదో, ఏది కాదో పూర్తిగా తెలిసి ఉంటుంది. ఒక వాహనాన్ని సృష్టించిన వానికి, ఆ వాహనంలో పెట్రోలు ముఖ్యమో, నీళ్ళు ముఖ్యమో తెలిసి ఉంటుంది. ఆ వాహానాన్ని సృష్టించిన వాడు అందులో పెట్రోల్ వేయమంటే, మనము అందులో పెట్రోలే వేయాలి.

ఈ సృష్టిని (భూమిని) సృష్టించినవాడు బోధించినట్లు, మానవులు దీనిపై ఉంటేనే, ప్రపంచంలో శాంతి ఉంటుంది. ఇలా చేస్తేనే మనకు మానసిక శాంతి లభిస్తుంది. దీని ద్వారా తెలిసింది ఏమిటంటే, అల్లాహ్ తో పాటు ముహమ్మద్ ﷺ ను కూడా అనుసరించాలి. అల్లాహ్ ను తార్కికంగా రుజువు చేసారు, కాని ముహమ్మద్ ﷺ ను, ఎలా నిరూపిస్తారు, అని ముస్లిమేతర సోదరుల్లో ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ముహమ్మద్ ﷺ దైవప్రవక్త, ఆయనపై ఖుర్ఆన్ అవతరించింది. ముహమ్మద్ ﷺ గురించి కేవలం ఖుర్ఆన్ లోనే కాదు, అనేక ఇతర మత గ్రంథాల్లో కూడా ప్రస్తావించబడింది. దీని గురించి అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "(ఓ ముహమ్మద్!) వారికి చెప్పు: 'ఓ ప్రజలారా! నేను భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి అయిన అల్లాహ్ తరఫున మీ వద్దకు పంపబడిన ప్రవక్తను." **(ఖుర్ఆన్, సూరా ఆరాఫ్, 7:158),** ఇక్కడ అల్లాహ్, 'ఓ ముస్లిములారా లేదా ఓ విశ్వాసులారా!' అని సంబోధించలేదు. దానికి బదులు, 'ఓ ప్రజలారా!' అని అన్నాడు. ముహమ్మద్ ﷺ జీవిత చరిత్ర గురించి, ఒక ముస్లింకు తెలుసుకునే హక్కు ఎంత ఉందో, ఒక ముస్లిమేతరునికి కూడా అంతే హక్కు ఉంది, అని దీని ద్వారా తెలుస్తుంది.
ముస్లిమేతరులు కూడా దీన్ని చదివి, దానిపై అమలు

చేసే ప్రయత్నం చేయాలి. ముహమ్మద్ ﷺ కేవలం మా ప్రవక్త, మీ ప్రవక్త కారు అని ముస్లిములు చెప్పలేరు, ఆయన ﷺ పూర్తి మానవజాతి కోసం పంపబడ్డ దైవప్రవక్త.

## ముహమ్మద్ ﷺ గురించి ఇతర ధార్మిక గ్రంథాల్లో

దైవప్రవక్త ముహమ్మద్ ﷺ పేరు ఇతర ధార్మిక గ్రంథాల్లో కూడా వచ్చింది. ఉదాహరణకు, యూదులు దైవగ్రంథంగా భావించే, Old Testament చదివితే, Deuteronomy, chapter 18, verse 18 లో, Song of  Solomon, chapter 5, verse 16 లో ముహమ్మద్ ﷺ గారి పేరు ఉంది. ఇస్రాయీల్ కు చెందిన ఒక ఖారీ (ఖుర్ఆన్ మంచి స్వరంతో చదివేవాడు) ఉన్నాడు. అతడు తమ గ్రంథాన్ని, షేఖ్ సుదైస్ గారు ఖుర్ఆన్ ను చదివినట్లు, మంచి కంఠ స్వరంతో చదువుతాడు. అతని ఖిరాత్ ఇంటర్నెట్ లో ఉంది. దానిలో ముహమ్మద్ ﷺ అనే పదం స్పష్టంగా వినబడుతుంది. ఇదే విధంగా New Testament లో -------- అనే పదం ఉంది. దీని అర్థం అరబీ భాషలో, చాలా ప్రశంసించబడేవాడు అని వస్తుంది. ఇదే విధంగా Gospel of John లోని, chapter 14, verse 15 మరియు 17 లో కూడా ముహమ్మద్ ﷺ గారి ప్రస్తావన ఉంది.

అబ్దుల్లాహ్ అడియార్ అనే హిందూ మత పండితులు ఉండేవారు. స్వామీజీ సత్యాన్ని తెలుసుకొని, ఇస్లాం శాంతి ధర్మం అని, ఒక పుస్తకం రచించినట్టు, అబ్దుల్లాహ్ అడియార్ గారు కూడా ముహమ్మద్ ﷺ జీవితంపై ఒక పుస్తకం వ్రాసారు. దాని పేరు 'నేను ప్రేమించే ఇస్లాం.' ఇది తమిళ భాషలో ఉంది. హిందూ సోదరుల ధార్మిక పుస్తకం 'భవిష్య పురాణా' లలో రాబోయే కాలపు మాటలు ఉంటాయి. దీనిలోని ------ 3, ఖండ్ 3, అధ్యాయ్ 3, శ్లోక 3,4 లో కల్యుగంలో వచ్చే టీచర్, గురువు గురించి తెలియజేయబడింది. ఇదే విధంగా గురు గ్రంథ్ లోని page no. 141, verse no. 11 లో ముహమ్మద్ ﷺ పేరు స్పష్టంగా నేడు కూడా ఉంది. అంటే, నేడు కూడా ముహమ్మద్ ﷺ పేరు అన్ని ధార్మిక గ్రంథాల్లో లభిస్తుంది. ముహమ్మద్ ﷺ అల్లాహ్ ద్వారా పంప బడ్డ అంతిమ ప్రవక్త అని నిరూపించబడింది. ఆయన ﷺ తర్వాత ఏ ప్రవక్తా రాడు. అందుకే దైవప్రవక్త ముహమ్మద్ ﷺ బోధనలు తెలుసుకోవడం అత్యవసరం. ఆయన ﷺ బోధనలలో, అల్లాహ్ ఇష్టా అయిష్టాలు అన్నీ ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుంటే, ఇక ఇతర బోధనలు, ప్రవచనాలు తెలుసుకునే అవసరం ఉండదు. మనిషికి ఏది మంచో, ఏది చెడో తెలుసుకోవటానికి అనేక పుస్తకాలు చదవాల్సిన అవసరం గానీ, తల నొప్పి గానీ

ఉండదు. ఇలాంటి స్థితిలో ప్రతి ఒక్కడూ తన సిద్ధాంతాన్ని తీసుకువస్తాడు. కొందరు – పర్వతాలలో, చెట్లలో, అరణ్యాలో, గుహలలో – సత్యాన్ని తెలుసుకున్నామని అంటూ ఉంటారు. ఇలా ప్రపంచం మొత్తం గాలిస్తూ తిరగాల్సిన అవసరం లేదు. అల్లాహ్ స్వయంగా దాన్ని ఖుర్ఆన్ ద్వారా మానవులకు అందజేశాడు. దీని అధ్యయనం ద్వారా మనిషికి ఏది మంచో, ఏది చెడో సులభంగా తెలిసిపోతుంది. ఇది ఏం కష్టమైన పని కాదు. ఇలా చాలా సులభంగా మనిషి మనశ్శాంతిని, మానసిక శాంతిని, ప్రపంచ శాంతిని పొందగలుగుతాడు.

## ముహమ్మద్ ﷺ ప్రవక్త అని శాస్త్రవేత్తలు కూడా నిర్ధారించారు

నేటి కాలంలో వైజ్ఞానులు కూడా దైవప్రవక్త ముహమ్మద్ ﷺ ను ప్రవక్తగా స్వీకరిస్తున్నారు. ప్రపంచంలో అనేక ధర్మాలు, ధార్మిక పుస్తకాలు ఉన్నాయి, అయిననూ శాస్త్రవేత్తలు ముహమ్మద్ ﷺ ను దైవప్రవక్తగా ఒప్పుకుంటున్నారు. దీని ఉదాహరణ – విలియం కీథ్ మోరే, అనే ప్రసిద్ధ శాస్త్రవేత్త ఉన్నాడు. అతను ఇలా అన్నాడు, "ఈ ఖుర్ఆన్ అల్లాహ్ తరఫు నుండి అవతరించింది అని నేను విశ్వసిస్తున్నాను. ఒక మానవుడు ఈ పుస్తకాన్ని

రచించలేడు.” అతను తన ఈ దావాను ఎలా నిరూపించాడు? అతను ఇచ్చిన నిరూపణ – దైవప్రవక్త ముహమ్మద్ ﷺ ఈ ప్రపంచంలో వచ్చినప్పుడు, అది అంధకార కాలం (Dark Age). ఆ కాలంలో, నాసా లాంటి సాంకేతిక సంస్థ గానీ, ఆక్స్ఫర్డ్ లాంటి విశ్వవిద్యాలయం గానీ, కంప్యూటర్ గానీ ఏదీ లేదు. అది అంధకార కాలం (Dark Age) అని అందరూ ఒప్పుకుంటారు. ప్రపంచంలో నలువైపులా అంధకారం వ్యాపించి ఉంది. అందులో దైవప్రవక్త ﷺ నిరక్షరాస్యులు. ఆయన ﷺ గారికి చూసి చదవటం గానీ, వ్రాయటం గానీ తెలీదు. ఆ సమయంలో పరిశోధన భావమే ఉండేది కాదు. ఆ సమయంలోని ఈ పుస్తకం, అంటే ఖుర్ఆన్ లో, నేటికీ విజ్ఞాన శాస్త్రానికి అంతుచిక్కని దాదాపు 100 విషయాల గురించి లిఖితమై ఉంది. ఖుర్ఆన్ లోని విషయాలు, నేటి విజ్ఞాన శాస్త్రం కంటే ఆధునికమైనవి. నేటి ఆధునిక యుగంలో, నేటి ఆధునిక విజ్ఞాన శాస్త్రం నిరూపించే, అనేక విషయాలు ఆ కాలం నాటి ఈ దైవ గ్రంథం ఖుర్ఆన్ లో ఉన్నాయి. వీటిలో నుంచే కొన్నిటిని నేను మీ ముందు ఉంచుతాను, దీని వల్ల ఖుర్ఆన్ దైవగ్రంథమని మరియు ముహమ్మద్ ﷺ దైవప్రవక్త అని స్పష్టంగా నిరూపణ అవుతుంది, ఇన్ షా అల్లాహ్!

ఉదాహరణకు – “భూమ్యాకాశాలు కలిసి వుండగా, మేము వాటిని విడదీసినవైనాన్ని తిరస్కారులు చూడలేదా? ఇంకా, ప్రాణమున్న ప్రతి దానినీ మేము నీటితోనే చేశాము. అయినప్పటికీ వీళ్లు విశ్వసించరా?” **(ఖుర్ఆన్, సూరా అంబియా, 21:30)** ఈ ఆయతులో Big Bang theory గురించి చెప్పడం జరిగింది. దీన్ని నేటి శాస్త్రవేత్తలు ఆధునిక పరికరాల ద్వారా కనుగొని నిర్ధారిస్తున్నారు. ఈ విషయం ఖుర్ఆన్ లో 1400 సంవత్సరాల ముందు తెలియజేయబడింది. ఈ సృష్టిని సృష్టించిన వాడే ఇందులో (ఖుర్ఆన్ లో) ఈ విషయాలన్నీ తెలుపగలడు. దైవప్రవక్త ముహమ్మద్ ﷺ ఈ పుస్తకాన్ని (ఖుర్ఆన్ ను) వ్రాయలేదని దీని ద్వారా నిరూపితమైనది. అంతే కాదు, ఇది దైవవాణి అని, అల్లాహ్ తరఫున అవతరింపజేయబడిందని నిరూపితం అవుతుంది.

నేటి శాస్త్రవేత్తలు అందరూ, సృష్టిలోని అన్ని DNA పై ఆధారపడి ఉన్నాయని ఒప్పుకుంటారు. ఈ DNA నీళ్ళ పై ఆధారపడి ఉంది. ఈ విషయం గురించి మహోన్నతుడైన అల్లాహ్ దైవగ్రంథమైన ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: “భూమ్యాకాశాలు కలిసి ఉండగా, మేము వాటిని విడదీసిన వైనాన్ని తిరస్కారులు చూడలేదా? ఇంకా, ప్రాణమున్న ప్రతి దానినీ మేము నీటితోనే చేశాము. అయినప్పటికీ

నీళ్ళు విశ్వసించరా?" **(ఖుర్ఆన్, సూరా అంబియా, 21:30)** శాస్త్రజ్ఞులందరూ సృష్టిలో ప్రతీదీ DNA పై ఆధారపడి ఉంది అని అంటున్నారు, మరి ఈ DNA ప్రాణం నీళ్ళు. ఈ విషయాన్ని ఖుర్ఆన్ 1400 సంవత్సరాల క్రితమే తెలిపింది. ఖుర్ఆన్ దైవగ్రంథం అనటానికి ఇది కూడా ఓ ముఖ్యమైన ఆధారం.

ఇదే విధంగా దైవగ్రంథమైన ఖుర్ఆన్ లో మరో చోట ఇలా సెలవీయబడింది: "తరువాత అతన్ని వీర్య బిందువుగా చేసి ఓ సురక్షిత చోటులో నిలిపి ఉంచాము. మరి ఆ వీర్య బిందువును ఘనీభవించిన రక్తంగా చేశాము. మరి ఆ రక్తపు ముద్ధను మాంసపు పిండంగా మార్చాము. దరిమిలా ఆ పిండాన్ని ఎముకలుగా చేశాము. పిదప ఆ ఎముకలకు మాంసం తొడిగించాము. అటుపిమ్మట దాన్ని భిన్నమైన సృష్టిగా ప్రభవింపజేశాము. అందరికన్నా ఉత్తమ సృష్టికర్త అయిన అల్లాహ్ శుభకరుడు. మరి ఆ తరువాత మీరంతా తప్పకుండా మరణిస్తారు." **(ఖుర్ఆన్, సూరా మూమినూన్, 23:13,14,15)** ఈ ఆయాతులలో (వచనాలలో) Embryology (గర్భాశయం) గురించి ఎంత వివరంగా (పూసగుచ్చినట్టు) చెప్పబడిందంటే, నేటి డాక్టర్లు కూడా ఇది చదివి ఆశ్చర్యచకితులవుతున్నారు. ఈ ఆయాతులలో, తల్లి గర్భంలో శిశువు ఎలా

పెరుగుతుందో, ఏడు దశలలో తెలియజేయబడింది. శాస్త్రవేత్తలు దీన్ని (తల్లి గర్భంలో శిశువు దశలను), నెలల్లో విభజించాలని ప్రయత్నం చేసారు. కాని విలియం కీథ్ మోర్, తన పుస్తకం “The Embryology” లో ఇలా అన్నారు: “పవిత్రమైన ఖుర్ఆన్ చదివాక, మాకు Embryology గురించి అర్థం చేసుకోవడం చాల సులువు అయిపోయింది. ఎందుకంటే, ఇందులో దీన్ని నలభై నలభై రోజుల దశలుగా విభజించబడింది. దీని ద్వారా ప్రతి విషయం గురించి చాలా సున్నితంగా మరియు వివరంగా తెలుసుకునే మరియు అర్థం చేసుకునే అవకాశం లభించింది. ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్ ను) దైవప్రవక్త ముహమ్మద్ ﷺ రచించలేదు, అంతేకాదు దీన్ని మన సృష్టికర్త (అల్లాహ్) తప్ప ఎవరూ తెలియజేయలేరు అని నేను స్వీకరిస్తున్నాను.

దీని ద్వారా రెండు విషయాలు నిరూపితమవుతున్నాయి. ఒకటేమిటంటే, ఖుర్ఆన్ ను ఒక మానవుడు రచించలేడు. ఎందుకంటే, ఇందులో తెలియజేయబడిన విషయాలు, ఒక సృష్టికర్త (అల్లాహ్) తప్ప ఎవ్వరూ తెలుపలేరు. రెండవది ఏమిటంటే, ఈ సత్య వచనాలన్నీ తెలియజేసింది దైవప్రవక్త ముహమ్మద్ ﷺ. ఒక వైపు అల్లాహ్ ఉనికి (సృష్టికర్త అని), మరో వైపు ముహమ్మద్ ﷺ దైవప్రవక్త అన్న విషయాలు, స్పష్టంగా నిరూపితం

అయ్యాయి. ఈ సత్యాలను తెలుసుకున్న తరువాత మానవుడు, తప్పకుండా మనశ్శాంతిని మరియు మానసిక శాంతిని పొందగలుగుతాడు.

## ప్రళయదినం పై విశ్వాసం ద్వారా మానవునికి మనశ్శాంతి లభిస్తుంది

మనిషికి మానసిక శాంతి లభించాలంటే, ప్రళయ దినంపై (అంతిమ దినంపై, తీర్పు దినంపై) గాఢమైన విశ్వాసం ఉండటం అత్యవసరం. ఒక మనిషి తప్పుడు పని గానీ, తీవ్రవాద కార్యం గానీ అందరి ముందు చేయడానికి భయపడతాడు. ఎందుకంటే ఇది మానవ నైజం మరియు ఎవరైనా చూస్తే, అతనికి విరుద్ధంగా సాక్ష్యం ఇస్తారు. అలాగే ఒక దొంగ, ఎవరైనా (పోలీసులు లేదా ప్రజలు) తనను చూస్తున్నారంటే, దొంగతనం చేయడు. అంతేకాదు, అక్కడి నుండి పారిపోయే ప్రయత్నం చేస్తాడు. ఒక మనిషి మస్తిష్కంలో ఎల్లప్పుడూ ఈ ఆలోచన ఉంటే – "...నిశ్చయంగా అల్లాహ్ మీపై నిఘా వేసి ఉన్నాడు." **(ఖుర్ఆన్, సూరా నిసా, 4:1)** మరియు, "కనుక ఎవడు అణుమాత్రం సత్కార్యం చేసినా దాన్ని అతను చూసుకుంటాడు. మరెవరు అణుమాత్రం దుష్కార్యం చేసినా దాన్ని అతను చూసుకుంటాడు." **(ఖుర్ఆన్, సూరా జిల్ జాల్,**

**99:7,8)** – అతను ఎలాంటి చెడు పని చేయడానికి సాహసించడు. ఎందుకంటే, ఒకవేళ నేను ఎవరినైనా హత్య చేస్తే, అల్లాహ్ దాన్ని చూస్తున్నాడు మరియు ఒక రోజు (ప్రళయం నాడు) నాకు అతని ముందు దీని జవాబు ఇవ్వవలసి ఉంటుంది, అనే ఆలోచన అతన్ని తప్పుడు పని నుండి ఎల్లప్పుడూ ఆపుతూ ఉంటుంది. మహోన్నతుడైన అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: ఈ కారణంగానే మేము ఇస్రాయీలు సంతతిపై ఈ ఫర్మానా విధించాము: "ఎవరైనా ఒకరి హత్యకు ప్రతీకారంగా కాకుండా, భూమిలో కల్లోలాన్ని రేకెత్తించినందుకు కాకుండా, అకారణంగా ఎవరినైనా చంపినట్లయితే అతడు సమస్త మానవులను చంపిన వాడవుతాడు. అలాగే ఎవరైనా ఒకరి ప్రాణాన్ని రక్షిస్తే అతడు సమస్త మానవుల ప్రాణాలను రక్షించిన వాడవుతాడు." వారి వద్దకు మా ప్రవక్తలెందరో స్పష్టమైన నిదర్శనాలను తీసుకు వచ్చారు. కాని ఆ తరువాత కూడా వారిలో చాలా మంది అవనిలో దుర్మార్గం, దౌర్జన్యాలకు పాల్పడేవారు ఉన్నారు. **(ఖుర్ఆన్, సూరా మాయిదా, 5:32)** ఒక అమాయకుడిని హత్య చేయడం నిషిద్ధం చేయబడింది. అల్లాహ్ అన్నీ చూస్తున్నాడు. ప్రతి మనిషి కర్మలను వ్రాయడం జరుగుతుంది - ఈ ఆలోచనలన్నీ మనిషిని తప్పుడు పనుల నుండి

ఆపుతాయి. ఉదయం అతడు లోకులకు భయపడి తప్పుడు పనులు చేయడు, అలాగే రాత్రి అంధకారంలో కూడా అల్లాహ్ చూస్తున్నాడనే భావం అతన్ని రాత్రి కూడా తప్పుడు పనుల నుండి దూరంగా ఉంచుతుంది. దీని మూలంగా మనిషి స్వయంగా శాంతి పరుడు అయిపోతాడు. అల్లాహ్ ప్రతి సమయం, ప్రతి చోట తనను చూస్తున్నాడన్న భావం వల్ల అతడి అంతర్గత శాంతి (inner peace) బలపడుతుంది. అల్లాహ్ నిజమైన పరిచయం వల్ల - అల్లాహ్ ఎంత శక్తిమంతుడో, అతని లక్షణాలు ఏమిటో, అతని పేర్లు ఏమిటో – మనిషికి స్పష్టంగా తెలుస్తాయి. అప్పుడు అతనికి మానసిక శాంతి కూడా లభిస్తుంది. తత్కారణంగా సమాజంలో శాంతి (external peace) స్థాపితమవుతుంది.

**సామాజిక శాంతి:**

**దీన్ని స్థాపించడానికి ఇస్లామీయ బోధనలు అవసరం:**

**ఇస్లామీయ బోధనలు మనిషిని కేవలం ప్రపంచానికి అంకితం కాకుండా చేస్తాయి మరియు వాటి బోధనలు మనిషిని పాపాల నుండి కాపాడుతాయి:**

నేటి స్థితిలో ప్రజల ముందు ఈ హదీసును తీసుకురావటం అత్యవసరం: దైవప్రవక్త ﷺ ప్రళయం గురించి చెబుతూ ఇలా అన్నారు: "మీరు ------ చేసి, ఆవుల తోకలు పట్టుకొని, వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నప్పుడు మరియు దైవమార్గంలో పాటుపడటాన్ని (జిహాద్) వదలిపెడితే, అల్లాహ్ మీపై పరాభావాన్ని మోపుతాడు. అది మిమ్మల్ని మీరు తిరిగి అల్లాహ్ ధర్మం వైపు రానంత వరకు వదలిపెట్టదు." **(దీని ఉల్లేఖనకర్త అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజిఅల్లాహుఅన్హు, షేఖ్ అల్బాని రహిమహుల్లాహ్ గారి సహీహ్ అబూ దావూద్:3462)** ఈ విషయంలో అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "మీపై ఏ ఆపదలొచ్చిపడినా, అవి మీ చేజేతులా చేసుకున్న చేష్టల (పాపాల) ఫలమే. ఆయనైతే (వాటిలో) చాలా విషయాలను మన్నిస్తూ ఉంటాడు." **(ఖుర్ఆన్, సూరా షూరా, 42:30)** మన పాపాల కారణంగానే మనకు ఆపదలు వస్తూ ఉంటాయి. ప్రపంచంలో నేడు ఏకదైవారాధన చేసేవారి కంటే, బహుదైవారాధకులు ఎక్కువగా ఉన్నారు. సున్నత్ (దైవప్రవక్త ﷺ ఆచరణలు) పై అమలు చేసే వారి కంటే, బిదత్ (ధర్మంలో కొత్త పోకడ) పై అమలు చేసే వారు ఎక్కువగా ఉన్నారు. నమాజులు ఆచరించే వారికంటే, నమాజులు ఆచరించని వారు ఎక్కువగా ఉన్నారు. ఉత్తమ ణాలు

గల వారికంటే, చెడు లక్షణాలు గల వారు ఎక్కువగా ఉన్నారు. మంచి వారి కంటే చెడ్డ వారు (దొంగలు, వ్యభిచారులు, చాడీలు చెప్పేవారు, ఇతరులను ముంచే వారు, మోసం చేసే వారు, కష్టపెట్టే వారు) ఎక్కువగా ఉన్నారు. ఈ పాపాలు జరుగుతున్నంత వరకు అల్లాహ్ సహాయం రానే రాదు. అల్లాహ్ సహాయాన్ని, కారుణ్యాన్ని పొందాలనుకుంటే, పైన పేర్కొన్న పాపాలన్నీ వదలివేయాలి. ఇది తప్పనిసరి.

## ఉత్తమ నడవడిక మరియు ప్రజాసేవను ఇస్లాం బోధిస్తుంది:

మహోన్నతుడైన అల్లాహ్ ఉత్తమ నడవడిక మరియు ప్రజా సేవ భావం కలిగి ఉండాలని ఆదేశించాడు: “మంచీ-చెడు (ఎట్టి పరిస్థితిలోనూ) సమానం కాలేవు. (ఓ ప్రవక్తా!) చెడును మంచి ద్వారా తొలగించు. ఆ తరువాత (నువ్వే చూద్దువు గాని), నీకూ – తనకూ మధ్య బద్ధ విరోధం ఉన్న అతను సైతం నీకు ప్రాణస్నేహితుడైపోతాడు.” **(ఖుర్ఆన్, సూరా ఫుస్సిలత్, 41:34)** తాయిఫ్ సంఘటన – దైవప్రవక్త ﷺ ను ప్రజలు రాళ్ళతో కొట్టి శరీరం మొత్తం హూనం చేశారు. ఆ సమయంలో పర్వతాల దూత (ఫరిష్తా) వచ్చి, ‘మీరు అనుమతిస్తే, వీరిని (మిమ్మల్ని కొట్టిన

వారిని) రెండు పర్వతాల మధ్య నలిపి వేస్తాను' అని అన్నారు. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు: "కేవలం ఒక్క అల్లాహ్ ను పూజించే మరియు అల్లాహ్ కు ఎవరినీ సాటి కలపని వారిని, అల్లాహ్ వీరి నుండి ప్రభవింపజేస్తాడని నాకు నమ్మకం ఉంది," అని అన్నారు. **(ఉల్లేఖనకర్త: ఆయిషా రజిఅల్లాహుఅన్హా, బుఖారీ:3231)** ముహమ్మద్ బిన్ ఖాసిం రహిమహుల్లాహ్, ఈ తాయిఫ్ జాతి వారే. భారత దేశంపై మొట్టమొదట దాడి చేసిన వారు వీరే. గుజరాత్ లో వచ్చిన ముగ్గురు సహాబా (దైవప్తవక్త ﷺ అనుచరులు) తాయిఫ్ వారే. తత్కారణంగా నేడు భారత దేశంలో 25 కోట్ల ముస్లిములు ఉన్నారు, అల్లాహ్ కృప వల్ల. ఇదంతా దైవప్రవక్త ﷺ సహనం మరియు త్యాగాల వల్ల సాధ్యమయింది. తాయిఫ్ సంఘటనలో దైవప్రవక్త శరీరం అంతా రక్తసిక్తమై పోయింది. అయిననూ ఆయన ﷺ తన కోసం కాకుండా ఇతరులను (మానవజాతిని) నరకం నుండి ఎలా కాపాడాలి అని ఆలోచించేవారు. వీరు కాకపోయినా వీరి తరువాత తరం అయినా, ఒక్క అల్లాహ్ ను ఆరాధించి, నరకం నుండి రక్షించబడాలి అని ఎల్లప్పుడూ తపన పడేవారు. వీరికి మరో అవకాశం దొరకాలి అని ఆయన ﷺ ఆశ పడేవారు. ఆయన ﷺ గారి ఆలోచనను మరియు త్యాగాలను చూడండి! మక్కా విజయ సమయంలో కూడా

దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు: "అబూ సుఫ్యాన్ ఇంటిలో ప్రవేశించిన వాడు రక్షించబడ్డాడు." వాస్తవానికి, అబూ సుఫ్యాన్, దైవప్రవక్త ﷺ బద్ధ శత్రువు మరియు ఆయన ﷺ ను 21 సంవత్సరాలు ఇబ్బంది పెట్టారు. ఇలాంటి 21 సంవత్సరాల బద్ధ శత్రువు ఇంట్లో వెళ్ళిన వారికి దైవప్రవక్త ﷺ క్షమిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే అవిశ్వాసుల నాయకులందరూ దైవప్రవక్త ﷺ ముందు హాజరై ఇస్లాం స్వీకరించారు.

అబూ బకర్ రజిఅల్లాహుఅన్హు హబ్షా (అబిసీనియా) కు వలస చేయడానికి మక్కా నుండి బయలుదేరారు. వారు బరకల్ ఘుమాద్ ప్రదేశంలో ఇబ్నె అల్ దఘ్నా అబూ బకర్ రజిఅల్లాహుఅన్హు ను కలిసారు. ఇబ్నె అల్ దఘ్నా ఖారహ్ జాతి నాయకుడు. 'ఎక్కడికి పోతున్నారు?' అని అతడు అడిగాడు. అబూ బకర్ రజిఅల్లాహుఅన్హు ఇలా జవాబిచ్చారు: "నా జాతి వారు నన్ను మక్కా నుండి వెళ్ళగొట్టారు." ఇబ్నె అల్ దఘ్నా ఇలా అన్నాడు: 'నిస్సందేహంగా మీలాంటి వ్యక్తి (ఉత్తమ గుణవంతుడు, సహనశీలి మరియు కృతజ్ఞుడు) స్వయంగా వెళ్ళడు, ఎవరూ వెళ్ళగొట్టలేరు.' చైనా మరియు రష్యా ల మధ్య గల మంగోల్ లో స్థిరపడ్డ తాతారీలు (తాతారీ జాతి వారు) ముస్లిములు (విశ్వాసులు) అయినప్పుడు, ఆ జాతి నుండే ముఘల్ వంశం ఆవిర్భవించింది, తరువాత

వారే భారత దేశానికి వచ్చారు. ఈ తాతారీలే (జాతి వారే) తుర్క్ పై శాసనం చేసారు. వారు 800 సంవత్సరాలు శాసించారు. అల్లాహ్ దయ మరియు అనుగ్రహం వల్ల ఈ తాతారీలను ఇస్లాం వైపు తెచ్చిన వారు ముగ్గురు: 1. ఇమాం ఇబ్నె తైమియహ్ రహిమహుల్లాహ్, 2. ముస్లిం మహిళలు, 3. నిజాయితీపరులైన ముస్లిం వ్యాపారస్థులు.

అల్లాహ్ విశ్వాసం (ఈమాన్) తో పాటు ఉత్తమ కర్మ మరియు ఉత్తమ వ్యవహారాన్ని కూడా ప్రాధాన్యత ఇచ్చాడు మరియు దీని గురించి ప్రత్యేకంగా ఆదేశించాడు. అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "మీరు మీ ముఖాలను తూర్పు దిక్కుకో, పడమర దిక్కుకో తిప్పటమే సదాచరణ కాదు. సదాచరణ అంటే వాస్తవానికి అల్లాహ్ ను, అంతిమ దినాన్నీ, దైవదూతలనూ, దైవగ్రంథాన్నీ, దైవప్రవక్తలనూ విశ్వసించటం. ధనప్రీతి ఉన్నప్పటికీ సమీప బంధువులకు, అనాథలకు, అగత్యపరులకు, బాటసారులకు, యాచించేవారికి (ధనాన్ని) ఇవ్వటం, బానిసలకు విముక్తి నొసగటం, నమాజును నెలకొల్పటం, జకాతును చెల్లిస్తూ ఉండటం, ఇచ్చిన మాటను నిలుపుకోవటం, లేమిలో కష్టకాలంలో, యుద్ధ సమయాలలో సహన స్థైర్యాలను

కనబరచటం – ఇవన్నీ కలిగి ఉన్నవారే వాస్తవానికి సత్యమూర్తులు. భయభక్తులు కలవారు కూడా వీరే." **(ఖుర్ఆన్, సూరా బఖరహ్, 2:177)** అల్లాహ్ అనాథలు మరియు బీదవారి పట్ల దయాకరుణ చూపమని ఆదేశించాడు: "కాబట్టి ఓ ప్రవక్తా! నువ్వు కూడా అనాథ పట్ల దురుసుగా ప్రవర్తించకు. యాచించే వానిని కసిరికొట్టకు." **(ఖుర్ఆన్, సూరా జుహా, 93:9,10)** ఈ భూమిపై ఇతరులకు సహాయపడే వారే అందరికంటే ఉత్తములు. దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు: "ఇతరులకు లాభం చేకూర్చే వారే అందరికంటే ఉత్తములు." **(ఉల్లేఖకులు- జాబిర్ బిన్ అబ్దుల్లాహ్, అస్ సహీహా అర్థం:44)** ఇతరులకు సహాయపడేవారికి అల్లాహ్ సహాయ పడతాడు. దైవప్రవక్త ﷺ ఇంకా ఇలా ప్రవచించారు: "తన సోదరుని సహాయంలో ఉన్నంతవరకు, అల్లాహ్ ఆ దాసుని సహాయంలో ఉంటాడు." **(ఉల్లేఖకులు- అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు, సహీహ్ ముస్లిం:2699)** ఇతరులకు సహాయపడేవారు మరియు కష్ట కాలంలో వారికి తోడ్పాటు అందించేవారిని, అల్లాహ్ ఇహ పరలోకాలలో సహాయపడతాడు. "ఎవరైతే కష్టంలో ఉన్న వారి కష్టాన్ని దూరం చేస్తారో, వారిని అల్లాహ్ ఇహ పర లోకాల్లో సౌలభ్యాన్ని చేకూరుస్తాడు."

**(ఉల్లేఖకులు- అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు, సహీహ్ ముస్లిం:2699)**

మానవులతో ఉత్తమంగా వ్యవహరించడం కూడా ఆరాధన అవుతుంది. దారిలో నుండి కష్టం కలిగించే చిన్న రాయి జరిపినా సరే. దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు: "దారి నుండి కష్టం కలిగించే వస్తువును తీయడం కూడా ధర్మమే." **(ఉల్లేఖకులు- ఉబైదుల్లాహ్ బిన్ అబ్బాస్, సహీహ్ జామే:42, షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ ఈ హదీసును ధ్రువీకరించారు)**

## ధర్మంలో అతి (కఠినం) మరియు మానవులపై అత్యాచారం ఇస్లాంలో నిషేధం:

ఇస్లాం ధర్మం అత్యాచారాన్ని మరియు అతి ని (కఠినాన్ని) నిషేధించింది. అతి (కఠినం) గురించి దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు: "మీరు ధర్మంలో అతి (కఠినం) చేయకండి. ఎందుకంటే మీకంటే ముందు తరాల వారు అతి (కఠినం) కారణంగా నాశనమయ్యారు." **(ఉల్లేఖకులు-ఉబైదుల్లాహ్ బిన్ అబ్బాస్, సహీహ్ జామే:2680, షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ ఈ హదీసును ధ్రువీకరించారు)**
అతి అంటే అనవసరంగా విషయాన్ని కఠినం చేసుకోవడం. ఇస్లాం ధర్మం, అతిని వారించినా

కొందరు ధర్మంలో అనవసర కఠినాన్ని తమపై వేసుకుంటారు. ఇది చాలా ప్రమాదకరమైన విషయం. దీని వల్ల మనిషి పతనానికి దగ్గర అవుతాడు. దీనికి దూరంగా ఉండడం అత్యవసరం. దీని వల్ల మనిషికి ధర్మంపై అమలు చేయడం కష్టమైపోతుంది. ఇందులో (ధర్మంలో) సంతులనం పాటించాలి. ఇస్లాం బోధనలు మనకు సరిపోతాయి.

ఇదే విధంగా మానవులతో గానీ, అల్లాహ్ సృష్టితాలతో గానీ అత్యాచారం చేయడం కూడా ఇస్లాం నిషేధించింది. అన్ని రకాల అత్యాచారాల నుండి దూరంగా ఉండాలి. దైవప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారు: "బాధితుని (అత్యాచారానికి గురైన వాడి) శాపం (అభిశాపం) నుండి దూరంగా ఉండండి. ఎందుకంటే బాధితుని ప్రార్థన (దుఆ – అభిశాపం) తప్పకుండా స్వీకరించబడుతుంది." **(ఉల్లేఖకులు- ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిఅల్లాహుఅన్హు, సహీహ్ బుఖారీ:3059)** బాధితుడు ముస్లిమేతరుడు అయిననూ అతని దుఆ (అభిశాపం) స్వీకరించబడుతుంది. అందువల్ల ముస్లిమేతరులపై కూడా అత్యాచారం చేయరాదు.

## కల్లోలం, అరాచకం నిషేధం

ఇస్లాం ధర్మంలో కల్లోలం, అరాచకం నిషేధించబడింది. అల్లాహ్ కల్లోలాన్ని ఇష్టపడడు. అల్లాహ్ ఖుర్ఆన్ లో ఈ విధంగా సెలవిచ్చాడు: "అల్లాహ్ నీకు ప్రసాదించిన దానితో పరలోక స్థానాన్ని కూడా అన్వేషించు. మరి నీ ప్రాపంచిక భాగాన్ని కూడా మరువబోకు. అల్లాహ్ నీకు ఏ విధంగా మేలు చేశాడో అదే విధంగా నువ్వు కూడా (ప్రజల పట్ల) సద్వ్యవహారం చెయ్యి. భువిలో అరాచకం కోసం ఆరాట పడకు. అరాచకం సృష్టించగోరే వారిని అల్లాహ్ ఎంతమాత్రం ఇష్ట పడడు." **(ఖుర్ఆన్, సూరా ఖసస్, 28:77)** ఏదైనా సంస్థ మంచి కార్యం చేస్తుంటే, దానిలో చిచ్చు పెట్టడాన్ని కల్లోలం, అరాచకం అంటారు. చాలా కష్టపడి వంతెన నిర్మించబడుతుంది. కాని కొంత మంది అరాచకులు దాన్ని కొంత సమయంలో కూల్చి వేస్తారు. పెద్ద పెద్ద పరిశ్రమలు స్థాపించడానికి అనేక నెలలు మరియు భారీ ధనం ఖర్చు అవుతుంది. కాని కొందరి అరాచకం వల్ల అదంతా సర్వ నాశనమైపోతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, సౌదీ అరేబియాలో అరాచకులకు విరుద్ధంగా ఒక పుస్తకం రచించబడింది. ఏ ధర్మం గానీ, ఏ విచారం గల వారు గానీ, తీవ్రవాదాన్ని సమర్థిస్తారా? ఏదైనా నిర్మించడం కష్టం, కాని దాన్ని కూల్చడం చాలా సులువు.

## అరాచక సమయంలో జ్ఞానం గల వారు మరియు అల్లాహ్ పై విశ్వాసం (ఏకదైవారాధన పై విశ్వాసం) ఉన్న వారి వైపు మరలాలి

ఏదైనా ముఖ్య సమాచారం వచ్చినప్పుడు, జాతి లేదా దేశ నాయకులు చాలా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే నాయకులు తెలివిగల వారై ఉండాలి. ప్రతి ఒక్కరూ నాయకులు కాలేరు. నాయకుని లక్షణాలు ప్రతి ఒక్కరిలో ఉండవు. నాయకుడిలో అనేక రకాల సామర్థ్యాలు ఉండాలి. అందుకే అల్లాహ్ అన్ని సమయాల్లో ముఖ్య నిర్ణయాల కోసం ధార్మిక పండితులను సంప్రదించాలని ఆదేశించాడు. అలా కాని పక్షంలో సమాజంలో అరాచకం పెరుగుతుంది. కొందరి మంచి నిర్ణయం వల్ల పూర్తి సమాజానికి, దేశానికి లాభం చేకూరుతుంది. అదే కొందరి తప్పుడు నిర్ణయం వల్ల పూర్తి సమాజానికి మరియు దేశానికి నష్టం వాటిల్లుతుంది. నేటి సమాజంలో ప్రత్యేకంగా సోషల్ మీడియా (social media) పై వచ్చే ప్రతి సమాచారాన్ని తనిఖీ చేయకుండా, ఇతరులకు చేరవేయడం వల్ల చాలా నష్టం జరుగుతుంది. అందుకే అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: “శాంతికి సంబంధించిన వార్త గానీ, భయాందోళనల్ని కలిగించే సమాచారం గానీ ఏదైనా వారికి అందినప్పుడు దాన్ని వారు చాటింపు వేసేస్తారు.

దానికి బదులు వారు ఆ విషయాన్ని ప్రవక్త కు, విషయం లోతుల్లోకి వెళ్ళే తమలోని విజ్ఞులకు చేరవేసి ఉంటే వారు అందలి నిజా నిజాలను, ఉచితానుచితాలను పరికించి ఒక నిర్ణయానికి రావటానికి ఆస్కారముండేది. దైవానుగ్రహం, ఆయన కారుణ్యమే గనక మీపై లేకుండినట్లయితే మీలో కొందరు తప్ప – అందరూ షైతాను అనుయాయులుగా మారిపోయేవారు." **(ఖుర్ఆన్, సూరా నిసా, 4:83)**

జ్ఞానం లేకుండా సామాజిక విషయాల్లో మాట్లాడడం ఇస్లామీ చట్టరీత్యా సరికాదు. నేడు ప్రజలు సామాజిక విషయాల్లో జ్ఞానం లేకుండా తలదూర్చే ప్రయత్నం చేస్తారు. ఇలా చేయడం సరికాదు. దీని వల్ల సమాజంలో అనేక నష్టాలు సంభవిస్తాయి. సహాబా (దైవప్రవక్త ﷺ అనుచరులు) కాలంలో ఒక వ్యక్తి సామాజిక విషయంలో చాలా మాట్లాడసాగారు. అప్పుడు ఒక సహాబా రజిఅల్లాహుఅన్హు అతన్ని ఆపుతూ ఇలా అన్నారు, ఉమర్ రజిఅల్లాహుఅన్హు కాలంలో ఏదైనా సామాజిక విషయం చర్చకు వస్తే, ఆయన బదర్ యుద్ధ సహాబాలందరినీ జమ చేసి వారితో చర్చించనత వరకు, ఎలాంటి నిర్ణయం తీసుకునేవారు కాదు. దైవప్రవక్త ﷺ సామాజిక విషయాల్లో జ్ఞానం లేకుండా మాట్లాడేవారిని హెచ్చరిస్తూ ఇలా అన్నారు: "అబూ హురైరహ్

రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు: "మోసం, దగాల కాలం వస్తుంది. ఆ సమయంలో అసత్యవాదిని సత్యవాదిగా మరియు సత్యవాదిని అసత్యవాదిగా భావించడం జరుగురుంది. నిజాయితీపరుణ్ణి మోసగాడిగా మరియు మోసగాడిని నిజాయితీపరుడిగా భావించడం జరుగుతుంది. ఆ కాలంలో --------- మాట్లాడుతుంది." ప్రజలు, "--------- అంటే ఏమిటి?" అని అడిగారు. దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు, "బలహీనుడు మరియు దుష్టుడు ప్రజల వ్యవహారాల్లో తలదూరుస్తాడు." **(సునన్ ఇబ్న్ మాజహ్:4036, సహీహ్)**

ప్రతి ప్రముఖ విషయాన్ని అప్పటి అధికారులు లేదా ధార్మిక పండితుల (ఉలమాల) వద్దకు తీసుకెళ్ళాలి. వారు విషయ లోతుల్లోకి వెళ్ళి, ధార్మిక చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని దాని పరిష్కారాన్ని నిర్దేశిస్తారు. దీని గురించి అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "ఓ విశ్వాసులారా! ఎవడయినా దుర్వర్తనుడు మీ వద్దకు ఏదైనా సమాచారాన్ని తీసుకువస్తే, దాని నిజానిజాలను నిర్ధారించుకోండి. అన్యథా మీరు నిజం తెలియని కారణంగా ఇతర జనులకు నష్టం కలిగించి, తరువాత చేసిన దానిపై సిగ్గుతో కుంచించుకు పోవలసిన పరిస్థితి రావచ్చు." **(ఖుర్ఆన్, సూరా హుజురాత్, 49:6)**

## చాలా కఠిన పరిస్థితుల్లో కూడా అవిశ్వాసులతో (ముస్లిమేతరులతో) ఉత్తమంగా వ్యవహరించాలి అని ఆదేశించబడింది

శత్రుత్వంలో నేడు పూర్తి జాతిని నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కాని దైవప్రవక్త ﷺ తాయెఫ్ మైదానంలో తనకు హాని చేసిన వారిని కూడా క్షమించి, ఉత్తమ ఆదర్శాన్ని నెలకొల్పారు. అంతేకాదు వారి కోసం దుఆ చేసి, ముస్లిమేతరులతో ఉత్తమంగా వ్యవహరించాలని చాటారు. హుదైబియ ఒప్పందంలో కూడా ఖురైష్ అవిశ్వాసులు ఒప్పందాన్ని ఉల్లంఘించినప్పుడు, దైవప్రవక్త ﷺ మాత్రం ఒప్పందాన్ని ఉల్లంఘించలేదు. ఇది దైవప్రవక్త ముహమ్మద్ ﷺ ప్రపంచానికి నేర్పిన ఆదర్శం.

## యుద్ధం కంటే ముందు యుద్ధ నివారణకు ప్రయత్నించాలి

ముస్లిములు ముస్లిమేతరులతో యుద్ధం చేస్తున్నప్పుడు కూడా, ఒకవేళ ముస్లిమేతరులు శాంతి ఒప్పందానికి వస్తే, ఆ సమయంలో ముస్లిములు శక్తిమంతంగా ఉన్ననూ, ముస్లిమేతరుల

శాంతి ఒప్పందం స్వీకరించడమే కాదు, వారికి రక్షణ ఇచ్చి, సురక్షిత ప్రాంతానికి చేరవేయాలని ఇస్లాం ధర్మం బోధిస్తుంది. ఒకవేళ ఆ ఒప్పందంలో ఏదైనా మోసం ఉండే అవకాశం ఉన్ననూ, అల్లాహ్ పై భారం వేసి, తమ ధన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఒప్పందం చేయాలని ఇస్లాం ధర్మం ఆదేశిస్తుంది. అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "ఒకవేళ వారు సంధివైపు మొగ్గు చూపితే (ఓ ప్రవక్తా!) నువ్వు కూడా సంధి వైపుకు మొగ్గుచూపు. అల్లాహ్‌పై భారం మోపు. నిశ్చయంగా ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. ఒకవేళ వారు నిన్ను మోసగించదలిస్తే, నీకు అల్లాహ్ చాలు. ఆయనే తన సహాయం ద్వారానూ, విశ్వాసుల ద్వారానూ నీకు తోడ్పడ్డాడు." **(ఖుర్ఆన్, సూరా అన్ఫాల్, 8:61,62)**

## యుద్ధ సమయంలో కూడా ముస్లిమేతరుడు, శాంతి మరియు సంధి ప్రస్తావనతో వస్తే, అతన్ని రక్షించడం విధి చేయబడింది

యుద్ధ సమయంలో శత్రువుల తరఫు నుండి ఒక వ్యక్తి శాంతి కోసం వచ్చిననూ, అతన్ని రక్షించి, సురక్షిత ప్రదేశానికి చేర్చే బాధ్యత ముస్లిముల పై విధి చేయబడింది. అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా

ఆదేశించాడు: “మీరింక సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన తరువాత అవిశ్వాసానికి ఒడిగట్టారు. ఒకవేళ మేము మీలో కొందరిని మన్నించినా, మరికొందరిని వారి నేరాలకుగాను కఠినంగా శిక్షిస్తాము” అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.” **(ఖుర్ఆన్, సూరా తౌబా, 9:66)**

## ప్రపంచంలో నేడు అశాంతికి కారాణాలు:

ఇస్లాం ధర్మం మానవుని మానసిక శాంతి మరియు సామాజిక శాంతి గురించి కూడా చింతన చేస్తుంది. నేడు ప్రపంచంలో ఉన్న అశాంతి కి, ఇస్లాం ధర్మం బోధించిన బోధనలపై అమలు చేయకపోవడమే కారణం అని, అనేక ఉదాహరణల ద్వారా నేను నిరూపించగలను. కాని ఇక్కడ నేను ముఖ్యమైన ఐదు విషయాలను చర్చించదలిచాను. ప్రపంచంలో నేడు అశాంతి కి ఐదు ముఖ్య కారణాలు ఉన్నాయి, అవి:

1. మొదటి కారణం పరదా వ్యవస్థను నిరాకరించడం. అంటే నేడు పరదా వ్యవస్థను సరిగ్గా ఆచరించకపోవడం వల్ల, ప్రపంచంలో అశాంతి వ్యాపిస్తుంది.
2. రెండో ముఖ్య కారణం వడ్డీ వ్యవస్థ.
3. మూడో కారణం మద్యపాన సేవనం.

4. నాలుగో కారణం అన్యాయం.
5. ఐదో కారణం తీవ్రవాదం.

## 1.పరదా వ్యవస్థ నిరాకరణ:

దీనికి కారణం ఏమిటి? ఏ ఏ దేశాల్లో నైతే పరదా వ్యవస్థ పాటించబడుతుందో, ఆ దేశాల్లో అపరాధ శాతం చాలా తక్కువగా ఉంది. అదే పరదా వ్యవస్థను పాటించని దేశాల్లో అపరాధ శాతం బాగా ఎక్కువగా ఉంది. ఈ విషయాన్ని అర్థం చేసుకోవడం చాలా తేలిక. ఇది సరళమైన తర్కం (simple logic). 30 June మరియు 1 July, Deccan Chronicle పత్రిక లో ఒక పరిశీలన (survey) వేయబడింది. దీని ప్రకారం స్త్రీలు తక్కువ దుస్తులు లేదా బిగుసుకున్న దుస్తులు ధరించిన సమయంలో, వారిపై అపరాధానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మలిక్ ఫహద్ (సౌదీ అరబ్ రాష్ట్రపతి) అమెరికా వెళ్ళినప్పుడు, ఆయన అక్కడి వారిని, ఇక్కడ అపరాధ శాతం (Crime Rate) ఎంత అని అడిగారు. దీని లెక్క కోసం మేము ఒక నిపుణుణ్ణి నియమించాల్సి ఉంటుంది, ఎందుకంటే ఇక్కడ అపరాధాలు ఎంత పెరిగాయంటే, వాటిని లెక్కించడం చాలా కష్టం, అని అక్కడి వారు జవాబిచ్చారు. అప్పుడు మలిక్ ఫహద్ సౌదీ అరబ్

అపరాధ శాతం గురించి చెబుతూ, మేము దాన్ని వేళ్ళపై లెక్క వేసి చెప్పగలము అని అన్నారు. దీని వల్ల తెలిసింది ఏమిటంటే, ఏ దేశాల్లోనైతే పరదా పాటిస్తారో, ఆ దేశాల్లో అపరాధాలు తక్కువగా ఉంటాయి, అలాగే పరదా పాటించని దేశాల్లో అపరాధాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అమెరికాలోని ఒక వెబ్ సైట్ 'RAIN' పై వెళితే, US Department of Justice రిపోర్ట్ ప్రకారం, అక్కడ ప్రస్తుతం ప్రతి 6 నిమిషాలకు ఒక మానభంగం (rape) జరుగుతుంది. ఇలాంటి సమాజాన్ని, దేశాన్ని సురక్షితమైనదని అనగలమా? నేడు అమెరికా సమాజం అసురక్షితం (insecure) అయిపోయింది. అక్కడ ఎలాంటి రక్షణ లేదు. ప్రతి 6 నిమిషాలలో ఒక మానభంగం (rape) జరుగుతుంది. మరియు ప్రతి 2 నిమిషాలకు ఒక బలాత్కార ప్రయత్నం (sexual harassment) జరుగుతుంది. ఇలాంటి ప్రదేశాన్ని సురక్షితం అనగలమా? భారత దేశంలో N.C.V. రిపోర్ట్ ప్రకారం లేదా 2008 లో Deccan Chronicle పత్రిక ప్రకారం, ప్రతి అర్ధ గంటకు ఒక మానభంగం జరుగుతుంది. అంటే పరదా పాటించని దేశాల్లో నేర శాతం (crime rate) పెరుగుతూ పోతుంది మరియు సామాజిక శాంతి స్థాపన అసంభవం అవుతుంది. కేవలం ఖుర్ఆన్ చదవడం వల్ల, శాంతి శాంతి అని అనడం వల్ల సమజంలో శాంతి స్థాపితం కాదు.

దైవప్రవక్త ﷺ మరియు సహాబా (ప్రవక్త ﷺ అనుచరులు)ల విధానాన్ని అమలు చేస్తే, సమాజంలో నిజమైన శాంతి స్థాపితమవుతుంది. దైవప్రవక్త ﷺ మరియు సహాబా, కేవలం చెప్పే వాళ్ళు కాదు, చెప్పిన దాన్ని అమలు చేసి చూపించే వారు. ఖుర్ఆన్ మరియు సహీ హదీసులు మనకు ఆచరణీయ ఉదాహరణలు చూపుతాయి, కేవలం కల్పిత మాటలు కాదు. ఇస్లాం ధర్మం శాంతి స్థాపనకు మార్గం చూపుతుంది. శాంతి స్థాపనకై అల్లాహ్ ఖుర్ఆన్ లో పరదా వ్యవస్థను పాటించమని ఆదేశించాడు. స్త్రీలు ఈ విధానాన్ని అమలు చేయాలి. అంతే కాదు, స్త్రీ పురుషుల అనవసర కలయికను అంతం చేయాలి. అప్పుడే సమాజంలో శాంతి స్థాపన అవుతుంది మరియు నేర శాతం తగ్గుతుంది. పరదా వ్యవస్థను పాటించక పోవడం వల్లనే నేడు ప్రపంచంలో నేర శాతం అధికంగా ఉంది. ఖుర్ఆన్ లో అల్లాహ్ పరదా వ్యవస్థ గురించి ఇలా సెలవిచ్చాడు: “ఓ ప్రవక్తా! తమపై నుంచి తమ దుప్పట్లను (క్రిందికి) వ్రేలాడేలా కప్పుకోమని నీ భార్యలకు, నీ కుమార్తెలకు, విశ్వాసులైన స్త్రీలకు చెప్పు. తద్వారా వారు చాలా తొందరగా (మర్యాదస్తులుగా) గుర్తించబడి, వేధింపుకు గురికాకుండా ఉంటారు. అల్లాహ్ క్షమించేవాడు, కనికరించేవాడు.” **(ఖుర్ఆన్, సూరా అహ్జాబ్, 33:59)**

పరదా వ్యవస్థ స్త్రీని కించపరచదు, స్త్రీని రక్షిస్తుంది. కాని ఫ్రాన్స్ మరియు ఇతర దేశాల్లో పరదా వ్యవస్థను నిషేధించాలని ప్రయత్నం జరుగుతుంది. ఈ విచారం కల వారు పరదా వ్యవస్థ వల్ల, స్త్రీపై అత్యాచారం అవుతుంది అని అంటున్నారు. ముస్లిమేతర సోదరులు ముస్లిం పురుషులు తమ స్త్రీలపై అత్యాచారం చేస్తున్నారని భావిస్తున్నారు. ముస్లిం స్త్రీలు పరదాకు సమ్మతంగా లేరని, వారిపై ఇది బలవంతంగా రుద్దబడుతుందని వారి భావన. కాని వాస్తవం అది కాదు. మేము ముస్లిం మహిళలపై పరదా పాటించమని బలవంతం చేయము. వాస్తవానికి అల్లాహ్ ముస్లిం స్త్రీలను పరదా పాటించమని ఆదేశిస్తున్నాడు. ఇది అల్లాహ్ ఆదేశం ప్రకారం పాటించబడుతుంది. పరదా వ్యవస్థను ముస్లిం పురుషులు బలవంతంగా రుద్దడం లేదు. ఈ ఇందులో అల్లాహ్ స్వలాభం ఏమీ లేదు. ఇందులో స్త్రీల సొంత లాభం మరియు రక్షణ ఉంది.

ఒకసారి ఒక టీవీ ఛానల్ పై నన్ను ఒకరు ఇలా ప్రశ్నించారు – మీరు (ముస్లిములు) తమ స్త్రీలను ఇంటి నుండి బయటకు ఎందుకు వెళ్ళనివ్వరు? దానికి నేను ఇచ్చిన సమాధానం – పరదా (బురఖా) బయట వెళ్ళడానికే వేసుకుంటారు. ఇస్లాం పరదా వ్యవస్థను విధి చేయడానికి కారణమే, స్త్రీ ఇంటి బయట వెళ్ళ వచ్చని అనుమతిస్తుంది. ఇంట్లో తన

భర్త ముందు స్త్రీ పరదా వేసుకొని కూర్చోదు. ఈ సమాధానం విని, ప్రశ్నించిన వ్యక్తి మౌనంగా ఉండిపోయాడు. నేడు మీడియా లోని కొందరు పరదా గురించి ఆక్షేపణ మరియు అవహేళన చేస్తున్నారు. కాని వీరికి సరిఅయిన జవాబు ఇవ్వడం చాలా అవసరం. పరదా వ్యవస్థలో సామాజిక శాంతి కూడా దాగి ఉంది. సామాజిక శాంతి స్థాపించాలంటే, పరదా వ్యవస్థ స్థాపించడం అత్యావసరం. ఇందులో కేవలం స్త్రీలకే కాదు పురుషులకు కూడా లాభం మరియు రక్షణ ఉంది.

## 2. వడ్డీ వ్యవస్థ

వడ్డీ వ్యవస్థ వల్ల ప్రపంచంలో అన్ని వైపులా అశాంతి నెలకొని ఉంది. అల్లాహ్ దీని గురించి ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "అల్లాహ్ వడ్డీని హరింపజేస్తాడు, దానధర్మాలను పెంచుతాడు. మేలును మరిచేవారిని, పాపిష్టులను అల్లాహ్ సుతరామూ ప్రేమించడు." **(ఖుర్ఆన్, సూరా బఖరహ్, 2:276)** నేడు ప్రపంచంలో వడ్డీ వల్ల ఎంత అశాంతి నెలకొని ఉందో ఊహించగలరా? Third World Country అనే పదాన్ని మొదటిసారిగా నెహ్రూ గారు వాడారు. ఆయన గారు చూశారు, కొన్ని దేశాలు దినదినానికి

ధనిక దేశాలు అవుతున్నాయి మరియు కొన్ని దేశాలు దినదినానికి పేద దేశాలు అవుతున్నాయి. ప్రపంచంలో ఇలాంటి పేద దేశాల సంఖ్య 155. ఈ దేశాల్లో ప్రజలకు ఒక పూట తిండి కూడా చాలా కష్టంగా లభ్యమవుతుంది. వీటినే Third World Country అంటారు. ఒక Orientalist, తన పుస్తకం 'The beyond Dependency culture' పుస్తకంలో ఇలా వ్రాశాడు: 'వడ్డీ వ్యవస్థ వల్ల ధనవంతుడు ఇంకా ధనవంతుడవుతాడు, అలాగే పేదవాడు ఇంకా పేదవాడైపోతాడు.' ఉదాహరణకు భారత దేశాన్నే తీసుకుందాము – Reserve Bank of India, 2008 రిపోర్ట్ ప్రకారం, భారత దేశం ఇతర దేశాల నుండి 201.4 బిలియన్ డాలర్ల ఋణం తీసుకుంది. దానికి వడ్డీగా భారత దేశం 16 బిలియన్ డాలర్లు చెల్లిస్తుంది. ఇంత భారి మొత్తంలో వడ్డీ చెల్లిస్తూ, అసలు పైకాన్ని ఎప్పుడు చెల్లించగలరు? ఒక ఆఫ్రికా దేశం తీసుకున్న అప్పుకు, నేడు వడ్డీ ఎంత పెరిగిందంటే, 1 డాలర్ కు 60 డాలర్ల వడ్డీ చెల్లించే పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల (వడ్డీ వల్ల) ధనికుడు ఇంకా ధనికుడై పోతున్నాడు, మరియు పేదవాడు ఇంకా పేదవాడై పోతున్నాడు. ఇదే సత్యం. ప్రపంచం మొత్తం డబ్బును ఒక చోట పోగు చేస్తే, అది 65.61 ట్రిలియన్ డాలర్లు అవుతుంది. ఇందులో ఆశ్చర్య పడాల్సిన విషయం ఏమిటంటే, ఇంత పెద్ద

మొత్తం, ప్రపంచంలోని 7 బిలియన్ ప్రజల్లో, కేవలం 0.15 ప్రజల వద్ద పోగు అయి ఉంది. మిగిలిన 1/3 శాతం డబ్బు 7 బిలియన్ ప్రజల వద్ద ఉంది. సర్వోన్నతుడైన అల్లాహ్ 1400 సంవత్సరాల ముందే దీని గురించి ఖుర్ఆన్ లో ఇలా సెలవిచ్చాడు: "...ఈ సంపద మీలోని ధనిక వర్గాల మధ్యనే పరిభ్రమిస్తూ ఉండరాదన్న ఉద్దేశంతో ఈ విధంగా నిర్ణయించటం జరిగింది...." **(ఖుర్ఆన్, సూరా హష్ర్, 59:7)** ఈ విధంగా కేవలం కొందరు ధనవంతుల చేతుల్లోనే డబ్బు అంతా పోగు కాకూడదు అంటే, వడ్డీ వ్యవస్థను అంతం చేయాలి. ఇలా చేయని పక్షంలో ప్రపంచంలో పేదరికం పెరుగుతూ పోతుంది, తీవ్రవాద సంఘటనలు పెరుగుతాయి, ప్రజల్లో అత్యాశ పెరుగుతుంది మరియు దొంగతనాలు సర్వ సాధారణం అయిపోతాయి.

### 3. మద్యపాన సేవనం

మద్యపానం వల్ల సమాజంలో శాంతి అంతమై, అశాంతి వ్యాపిస్తుంది. అల్లాహ్ ఖుర్ఆన్ లో మద్యపానం గురించి ఇలా సెలవిచ్చాడు: "ఓ విశ్వసించిన వారలారా! సారాయి, జూదం, బలిపీఠాలు, జోస్యం కోసం వాడే బాణాలు- ఇవన్నీ పరమ జుగుప్సాకరమైన విషయాలు, షైతాన్ చేష్టలు.

కాబట్టి వాటికి దూరంగా ఉండండి. మీరలా చేస్తే సాఫల్యం పొందవచ్చు. **(ఖుర్ఆన్, సూరా మాయిదా, 5:90)** ఆ తరువాత అల్లాహ్ ఇలా అంటున్నాడు: "సారాయి, జూదాల ద్వారా మీ మధ్య విరోధాన్ని, ద్వేషాన్ని సృజించాలనీ, అల్లాహ్ స్మరణ నుంచీ, నమాజు నుంచీ మిమ్మల్ని దూరంగా ఉంచాలని షైతాను కోరుకుంటున్నాడు. కనుక ఇకనయినా వాటిని మానుకోండి." **(ఖుర్ఆన్, సూరా మాయిదా, 5:91)** మద్యపానం వల్ల మనిషి అన్ని రకాల పాపాలు చేయడం ప్రారంభిస్తాడు. మద్యపానాన్ని అరబీ భాషలో 'అల్ ఖమర్' అంటారు. దీని అర్థం 'అన్నిటినీ కప్పివేయడం.' మద్యపానం మనిషి బుద్ధిని కప్పివేస్తుంది. అందుకే దీన్ని 'అల్ ఖమర్' అంటారు. దీని సేవనం వల్ల మనిషి బుద్ధి మందగిస్తుంది. మనిషి ఆలోచనా శక్తి అంతమైపోతుంది. దీని వల్ల మనిషి మంచి చెడుల మధ్య భేదాన్ని మరచిపోతాడు. ఈ స్థితిలో మనిషి తన అమ్మతో గానీ, చెల్లితో గానీ, బిడ్డతో గానీ కామక్రీడకు పాల్పడవచ్చు. మత్తు దిగిపోయాక తనను తాను కారాగారంలో లేదా ఆస్పత్రిలో పొందుతాడు మరియు తన కర్మ పై తనే సిగ్గుపడుతాడు. అమెరికాలో జరిగే నేరాలపై పరిశోధన చేస్తే, వాటిలో 6 శాతం నేరాలు మత్తు స్థతిలో జరిగినవి అని తెలుస్తుంది. అందుకే

సమాజంలో నుంచి మద్యపానాన్ని, వడ్డీని అంతం చేసి, పరదా వ్యవస్థను నెలకొల్పితే – ఇన్ షా అల్లాహ్ (అల్లాహ్ తలిస్తే) సమాజంలో శాంతి స్థాపితమవుతుంది.

## 4,5 . అన్యాయం, మానవ హక్కుల ఉల్లంఘన మరియు తీవ్రవాదం:

అన్యాయం కూడా సమాజంలో అశాంతికి ఒక కారణం. ఎక్కడైనా ఏదైనా తీవ్రవాద సంఘటన జరిగితే, వెంటనే దాన్ని ఏ అబ్దుల్లాహ్ పైనో లేదా అబ్దుల్ రహ్మాన్ పైనో మోపుతారు. తరువాత అతడు నిర్దోషి అని అతన్ని విడుదల చేస్తారు. కాని సమాజంలో అతని పరువు పోతుంది. అతణ్ణి అందరు ఏదోలా చూస్తారు. అతనికి ఆ సమయంలో చాలా కష్టం కలుగుతుంది. అప్పుడు అతను, ఏమీ చేయకుండానే నా పరువు తీసారు, ఇప్పుడు నేను తప్పకుండా ఏదైనా చేస్తాను అని భావించి తన ప్రతీకారాన్ని తీర్చుకుంటాడు. మీడియాలోని కొందరు ఇలా కొందరి పట్ల అన్యాయంగా ప్రవర్తించి, వారిని తీవ్రవాదం వైపు నెట్టుతున్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం వల్లనే కొందరికి అన్యాయం జరుగుతుంది మరియు దీని వల్ల తీవ్రవాదం

ఉత్పన్నమవుతుంది. పవిత్ర ఖుర్ఆన్ తీవ్రవాదాన్ని పూర్తిగా అంతం చేసే విధానాన్ని తెలియజేస్తుంది. ప్రపంచంలోని ఏ ధర్మం ఇంత మంచి విధానం చూపలేదు. సర్వోన్నతుడైన అల్లాహ్ ఖుర్ఆన్ లో తీవ్రవాదాన్ని అంతం చేసే అనేక ఉపాయాలు వివరించాడు. అసలు తీవ్రవాదం అంటే ఏమిటి? Us Department of Justice and War ప్రకారం తీవ్రవాదానికి ఇప్పటి వరకు 109 విబిన్న పరిచయాలు ఇవ్వబడ్డాయి. అంటే ప్రపంచానికి ఇప్పటి వరకు తీవ్రవాదం పరిచయమే సరిగా తెలియదు. అన్నీ వివరణల్లో ఒకటి సర్వ సాధారణం, అది – 'ఒక అమాయకునిపై చేయబడే అత్యాచారాన్ని తీవ్రవాదం అంటారు.' 1400 సంవత్సరాల పూర్వం అల్లాహ్ తన పవిత్ర గ్రంథం ఖుర్ఆన్ లో దీని గురించి ఇలా సెలవిచ్చాడు: "ఈ కారణంగానే మేము ఇస్రాయీలు సంతతిపై ఈ ఫర్మానా విధించాము: "ఎవరయినా ఒకరి హత్యకు ప్రతీకారంగా కాకుండా, భూమిలో కల్లోలాన్ని రేకెత్తించినందుకు కాకుండా, అకారణంగా ఎవరినయినా చంపినట్లయితే అతడు సమస్త మానవులను చంపినవాడవుతాడు. అలాగే ఎవరయినా ఒకరి ప్రాణాన్ని రక్షిస్తే అతడు సమస్త మానవుల ప్రాణాలను రక్షించిన వాడవుతాడు." వారి వద్దకు మా ప్రవక్తలెందరో స్పష్టమయిన నిదర్శనాలను తీసుకువచ్చారు. కాని ఆ తరువాత

కూడా వారిలో చాలా మంది అవనిలో దుర్మార్గం, దౌర్జన్యాలకు పాల్పడేవారు ఉన్నారు." **(ఖుర్ఆన్, సూరా మాయిదా, 5:32)** దైవప్రవక్త ﷺ ప్రవచనం: "ఎవరైనా ఒక (ఒప్పందం చేసుకున్న) వ్యక్తిని, హత్య చేస్తే, అతడు స్వర్గ సువాసన పొందలేడు." **(సహీహ్ బుఖారీ:3166)** భారత దేశం కూడా ఒక place of agreement. అందుకే ఇక్కడ నివసిస్తున్న ముస్లిమేతరుణ్ణి, హత్య చేసిన ముస్లిం స్వర్గపు సువాసన పొందలేడు. ఖుర్ఆన్ బోధనలు ఎంత ఉన్నతమైనవో దీని ద్వారా తెలుస్తుంది.

తీవ్రవాదుల గురించి ఖుర్ఆన్ లో ఇలా అనబడింది: "ఎవరు అల్లాహ్‌తోనూ, ఆయన ప్రవక్తతోనూ పోరాడుతారో, భూమిలో కల్లోలాన్ని రేకెత్తిస్తూ తిరుగుతుంటారో వారు వధించబడాలి. లేదా ఉరి కంబం ఎక్కించబడాలి. లేదా ఎదురుగా వారి కాళ్లు చేతులు ఖండించబడాలి. లేదా వారిని దేశం నుంచి బహిష్కరించాలి. ఇది ఇహలోకంలో వారికి కలగవలసిన పరాభవం. పరలోకంలో వారికి విధించబడే శిక్ష (ఇంతకన్నా) ఘోరంగా ఉంటుంది." **(ఖుర్ఆన్, సూరా మాయిదా, 5:33)** ప్రపంచంలోని ఏ ధర్మంలో లేదా మతంలో ఇంత స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి ? ఇస్లాం తప్ప మరే ధర్మంలో ఇంతటి స్పష్టమైన ఆదేశాలు, నిర్దేశాలు లేవు.

## మానవ హక్కులను కాపాడితే శాంతి స్థాపన అవుతుంది:

ఇస్లాం ధర్మంలో అల్లాహ్ హక్కులతో పాటు, మానవ హక్కులకు కూడా ప్రాధాన్యత ఇవ్వబడింది. ప్రతి ఒక్కరి హక్కులు మరియు విధులు వివరంగా, స్పష్టంగా తెలియజేయబడ్డాయి. ఖుర్ఆన్ లో ఇలా సెలవీయబడింది: "అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయనకు సహవర్తులుగా ఎవరినీ కల్పించకండి. తల్లిదండ్రుల పట్ల ఉత్తమంగా వ్యవహరించండి. బంధువుల పట్ల, తండ్రిలేని బిడ్డల పట్ల, నిరుపేదల పట్ల, ఆత్మీయులైన పొరుగువారి పట్ల, బంధువులు కాని పొరుగువారి పట్ల, ప్రక్కనున్న మిత్రుల పట్ల, బాటసారుల పట్ల, మీ అధీనంలో ఉన్న బానిసల పట్ల ఔదార్యంతో మెలగండి. నిశ్చయంగా అల్లాహ్ అహంకారంతో విర్రవీగేవారిని, బడాయి కొట్టే వారిని ఎంతమాత్రం ఇష్టపడడు." **(ఖుర్ఆన్, సూరా నిసా, 4:36)**

## ఇస్లాంలో ఆత్మహత్య నేరం:

ఇస్లాం బోధనల ప్రకారం, ఆత్మహత్య నిషేధించబడింది. ఇలా చేయడం అధర్మం

(హరాం). ఏ ధర్మం అయితే, ఆత్మహత్యను నిషేధించిందో, అది Suicide bombing ను ఎలా ప్రోత్సహిస్తుంది లేదా అనుమతిస్తుంది? ఖుర్ఆన్ లో ఇలా ఆదేశించబడింది: "ఓ విశ్వసించిన వారలారా! ఒండొకరి సొమ్మును అధర్మంగా తినకండి. అయితే పరస్పర అంగీకారంతో జరిగే క్రయ విక్రయాల ద్వారా లభించే దానిని (తినవచ్చు). మిమ్మల్ని మీరు చంపుకోకండి. నిస్సందేహంగా అల్లాహ్ మీపై అమితమైన దయగలవాడు." **(ఖుర్ఆన్, సూరా నిసా, 4:29)**

## ముస్లిమేతర తల్లిదండ్రుల సేవ ఆదేశం:

ఒక్కోసారి ఒకే చోట ఉండే వారిలో కూడా భేదాభిప్రాయాలు ఉత్పన్నమవుతాయి. ఒకే ఇంట్లో ఉండే తల్లిదండ్రుల మరియు పిల్లల మధ్య ధర్మం విషయంలో భేదం ఏర్పడుతుంది. ముస్లిములైన పిల్లలు, తమ ముస్లిమేతర తల్లిదండ్రుల పట్ల ప్రాపంచిక విషయాల్లో ఉత్తమంగా వ్యవహరించాలని ఇస్లాం ఆదేశిస్తుంది. సర్వోన్నతుడైన అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా ఆదేశిస్తున్నాడు: "మరి మేము మానవునికి అతని తల్లిదండ్రుల విషయంలో గట్టిగా తాకీదు చేశాము- అతని తల్లి అతన్ని ప్రయాసపై ప్రయాసకు ఓర్చుకుంటూ తన గర్భంలో మోసింది.

మరి అతని పాలను విడిపించటానికి రెండు సంవత్సరాలు పట్టింది. (కనుక ఓ మానవుడా!) నువ్వు నాకూ, నీ తల్లిదండ్రులకూ కృతజ్ఞుడవై ఉండు. (ఎట్టకేలకు మీరంతా) మరలి రావలసింది నా వద్దకే. ఒకవేళ నీకు తెలియని వారినెవరినైనా నాకు భాగస్వాములుగా నిలబెట్టమని వారిద్దరూ నీపై ఒత్తిడి తీసుకువస్తే మటుకు నువ్వు వారి మాట వినకు. ప్రపంచంలో మాత్రం వారి యెడల ఉత్తమరీతిలో మసలుకో. అయితే (మార్గానుసరణ విషయంలో మాత్రం) నా వైపు మరలి ఉన్న వానినే ఆదర్శంగా తీసుకో. ఆ తరువాత మీరంతా నా వైపుకే మరలి రావలసి ఉంటుంది. అప్పుడు నేను మీకు, మీరు చేస్తూ ఉండిన కర్మలన్నింటినీ తెలియపరుస్తాను."
**(ఖుర్ఆన్, సూరా లుఖ్మాన్, 31:14,15)**

మనతో ఉన్న వారు మన ధర్మాన్ని ఆచరించకపోయిననూ, వారి పట్ల ప్రాపంచిక వ్యవహారాల్లో ఉత్తమంగా మెలగాలని ఇస్లాం ధర్మం ఆదేశిస్తుంది. ముస్లిముల కర్మలను చూసి వారు (ముస్లిమేతరులు) ఇస్లాం ధర్మం వైపు ఆకర్షితులవ్వాలి. అందుకే అల్లాహ్ ముస్లిములను మంచిని, శాంతిని కోరే జాతి అని అన్నాడు. ముస్లిమేతరులతో ఉత్తమంగా మెలగాకుండా, వారిని ఇస్లాం వైపు ఆకర్షించడం సాధ్యం కాదు. అందుకే అల్లాహ్ ముస్లిములను మానవుల్లోని కీడును

ద్వేషించాలి, అంతే కాని మానవులను ద్వేశించకూడదు అని బోధించాడు.

## ముస్లిమేతరులతో మంచి సంబంధం స్థాపించాలనే ఆదేశం:

అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు: "మీ ధర్మం మీది, నా ధర్మం నాది." **(ఖుర్ఆన్, సూరా కాఫిరూన్, 109:6)** ధర్మం మాట వస్తే మేము మీ ధర్మం మీకు అభినందనీయం మరియు మా ధర్మం మాకు అభినందనీయం అని అంటాము. అంటే ధర్మం విషయంలో ఎలాంటి రాజీ (compromise) లేదు. ప్రతి ఒక్కరికి తను ఇష్టపడే ధర్మాన్ని ఆచరించే హక్కు ఉంది. ధర్మం విషయంలో ఎవరూ ఎవరిపై బలవంతం చేయకూడదు. ఇతరునిపై అత్యాచారం చేసి తన ధర్మంలో చేర్చుకోకూడదు. ఎందుకంటే, దివ్యమైన ఖుర్ఆన్ లో దీనికి అనుమతి ఇవ్వబడలేదు. ఎవరినైననూ బలవంతంగా ఇస్లాం లో తీసుకురావడం నేరం. దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ధర్మం విషయంలో బలవంతం ఏమీ లేదు. సన్మార్గం అపమార్గం నుంచి ప్రస్ఫుటమయ్యింది...." **(ఖుర్ఆన్, సూరా బఖరహ్, 2:256)**

## ముస్లిం అయినా, ముస్లిమేతరులైనా – పొరుగు వారితో ఉత్తమంగా వ్యవహరించాలి అని ఇస్లాం ఆదేశిస్తుంది:

ఇస్లాం ధర్మం ఇతర మానవుల ధన ప్రాణ రక్షణను, ముస్లిం విశ్వాసంతో (ఈమాన్) తో ముడిపెట్టింది. తన పొరుగు వాడు (ముస్లిమైననూ, ముస్లిమేతరుడైననూ), ఖాళీ కడుపుతో పడుకోగా, ఒక ముస్లిం కడుపునిండా భోజనం చేయడాన్ని అతని విశ్వాసంలో (ఈమాన్ లో) లోపంతో పోల్చింది. దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు: "తన పొరుగు వాడు ఆకలితో ఉండగా తను కడుపునిండా తినేవాడి (ముస్లిం) విశ్వాసం (ఈమాన్) అసంపూర్ణమైనది." **(సహీహుల్ తర్గీబ్:2562)** ఏ ధర్మం అయితే, తన పొరుగు వాడిని ఆకలితో చూడలేకపోతుందో ఆ ధర్మం ఇతరులను కష్టపెట్టడాన్ని, చంపడాన్ని ఎలా అనుమతిస్తుంది. ఏ ముస్లిం వల్ల నైతే అతని పొరుగు వాడు సురక్షితంగా ఉండడో, అతడు (ఆ ముస్లిం) ముందు నుండే స్వర్గానికి దూరమైపోయాడు.

దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు: "ఎవరివల్లనైతే అతని పొరుగు వాడు సురక్షితంగా ఉండడో, అలాంటి వ్యక్తి స్వర్గంలో ప్రవేశించజాలడు." **(సహీహ్ ముస్లిం:46)**

## సంబంధాలను పెంచాలి, వాటిని తెంచకూడదని ఆదేశించబడింది

ఇస్లాం లో సంబంధాలను త్రెంచడం అధర్మం మరియు వాటిని కలపడం విధి చేయబడింది. పవిత్ర ఖుర్ఆన్ లో గొప్పవాడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ఒకవేళ మీకు అధికారం లభిస్తే మీరు రాజ్యంలో (భువిలో) అరాచకం సృష్టించటానికి, బంధుత్వ సంబంధాల విచ్ఛిత్తికి పాల్పడటానికి కూడా వెనుకాడరు. అల్లాహ్ శాపం పడినది వీళ్ళపైనే. మరి (అల్లాహ్) వారిని చెవిటివారుగా చేశాడు, వారి కంటిచూపును పోగొట్టాడు." **(ఖుర్ఆన్, సూరా ముహమ్మద్, 47:22,23)** సంబంధాలను త్రెంచేవారిపై అల్లాహ్ శాపం పడుతుంది మరియు వారిని అల్లాహ్ చెవిటి వారుగా, గుడ్డి వారుగా చేస్తాడు. సంబంధాలు త్రెంచినచో, సంబంధీకులలో విరోధం రగిలించినచో, సమాజంలో అరాచకం ఉత్పన్నమవుతుంది.

## ఇస్లాం ధర్మం అమాయక ముస్లిమేతరుల పట్ల న్యాయం చేయమని ఆదేశిస్తుంది

ఇలా చేయడం వల్ల అల్లాహ్ ప్రసన్నుడవుతాడు. దైవగ్రంథమైన ఖుర్ఆన్ లో ఇలా సెలవీయబడింది: "ధర్మం విషయంలో మీపై కాలుదువ్వకుండా, మిమ్మల్ని మీ ఇల్లూ వాకిలి నుండి వెళ్ళగొట్టకుండా

ఉన్న వారితో మీరు సద్వ్యవహారం చేయటాన్ని, వారికి న్యాయం చేయటాన్ని అల్లాహ్ ఎంత మాత్రం విరోధించడు. పైగా అల్లాహ్ న్యాయం చేసే వారిని ప్రేమిస్తాడు." **(ఖుర్ఆన్, సూరా ముంతహినహ్, 60:8)**

## మధ్యవర్తిని చంపడం నిషిద్ధం

ఇస్లాం ధర్మంలో మధ్యవర్తిని హత్య చేయడం నిషిద్ధం చేయబడింది. ఒకసారి (తను ప్రవక్త అని ప్రకటించిన) ముసైలిమా బిన్ కజ్జాబ్ మధ్యవర్తి దైవప్రవక్త ﷺ వద్దకు వచ్చాడు. అతడు ప్రవక్త ﷺ తో చెడుగా వ్యవహరించాడు. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు: "అల్లాహ్ సాక్షి! మధ్యవర్తిని చంపే అనుమతి ఉంటే, నేను మీ ఇద్దరి తలలను మీ శరీరాల నుండి వేరు చేసేవాడిని." **(సహీహ్ జామె:1339)**

## విరోధులతో కూడా మంచి సంబంధం ఉంచాలనే ఆదేశం:

ఇస్లాం శాంతి స్థాపన కోసం విరోధులతో కూడా ఉత్తమంగా వ్యవహరించాలని ఆదేశిస్తుంది.

దైవప్రవక్త ﷺ రాక సమయంలో రోమ్ మరియు పారిస్ ల మధ్య పోరాటం జరుగుతుంది. వారిరువురు ఒకరినొకరు భరించే వారు కాదు. వారి శత్రుత్వం మూలంగా వారు ఒకరినొకరు హతమార్చుకునే హద్దుకు చేరుకున్నారు. కాని అల్లాహ్ దైవప్రవక్త ﷺ కు మదీనాలో రాజ్యం చేసే అవకాశం కల్పించినప్పుడు, ఆయన ﷺ విరోధులను భరించటమే కాదు, వారిని (యూదులను మరియు క్రైస్తవులను) కొన్ని షరతులతో ఇస్లామీయ రాజ్యంలో ఉండే అవకాశం కూడా కల్పించారు. మదీనాపై దాడి జరిగిన పక్షంలో, మదీనాలోని ముస్లిమేతరులను కూడా రక్షించే ఒప్పందం చేశారు. అంతే కాని, ధర్మం విషయంలో ఎలాంటి రాజీ చేయలేదు. అన్ని మతాల వారు ఒకే సమాజంలో కలిసికట్టుగా ఉండాలనే, నేటి నినాదాన్ని (mutual coexistence), 1400 సంవత్సరాల పూర్వం దైవప్రవక్త ﷺ మదీనాలో అమలు చేసి చూపించారు.

## అంతిమ పలుకులు మరియు అందరికీ ఇస్లాం పరిచయం, దాని వైపు పిలుపు

శాంతి రెండు రకాలు. ఒకటి మానవుని మానసిక శాంతి మరొకటి సామాజిక శాంతి. మానవునికి మానసిక శాంతి లభించాలంటే, అతడిని పుట్టించినవాడు

ఒక్కడై ఉండాలి. అతడే అల్లాహ్. ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసులలో అల్లాహ్ పరిచయాన్ని స్పష్టంగా తెలియజేయబడింది. దాన్ని విశ్వసిస్తే మానవుడు మానసిక శాంతిని పొందగలడు. అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ ﷺ బోధనల ద్వారా, అల్లాహ్ ఇష్టా అయిష్టాలు తెలుస్తాయి, ఈ ప్రపంచంలో జీవితం గడపాల్సిన తీరు తెలుస్తుంది, వాటిని ఆచరించినచో మానవునికి అసలైన శాంతి లభిస్తుంది. ఇదే విధంగా అంతిమ దినంపై విశ్వాసం ద్వారా మానవునికి మానసిక శాంతి మరియు సమాజానికి సామాజిక శాంతి లభిస్తుంది.